19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 5 డిసెంబరు 2025 | పేజీలు 8





8 లో...

## కోలాహలంగా మంత్రి స్వామి జన్మదినోత్సవం

క్యాంపు కార్యాలయం వద్ద పండుగ వాతావరణం





8 లో...

## ‘పల్లెకు పండుగొచ్చింది’

రూ.6.28 కోట్లతో 314 గోకులం షెడ్లు

త్వరితగతిన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

# రైతుల్ని మోసం చేసిన చరిత్ర జగన్‌ది

**అబద్ధాలకు జగన్‌రెడ్డి అంబాసడర్ - రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం**

**ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ కుట్రలే - ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు**

**రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనత మీదే: ఎమ్మెల్యే ఏలూరి ధ్వజం**

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగిన జగన్మోహన్‌రెడ్డి ఏ ఒక్కరోజు కూడా పొలంలో అడుగుపెట్టలేదని, నేడు అన్నదాతల సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరం, హాస్యాస్పదమని, ఆ మాటలు విన్న రైతులే నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు పేర్కొన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా రైతులను మరోసారి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న జగన్‌పై విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దెబ్బతీసిందన్నారు. రైతు సమస్యలను పరిష్కరించ కుండా, ఇప్పుడు తమ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్ అబద్ధాల అంబాసడర్‌లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్‌రెడ్డికి లేదని దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ రెండు విడతల్లో 6310 కోట్లు రైతు ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో దాన్యం కొనుగోలు చేశాక డబ్బులు కోసం రైతులను నెలల తరబడి కార్యాలయాలు



చుట్టూ తిప్పించుకుని వేధించారని నేడు గంటల వ్యవధిలోనే ఖాతాలో జమ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ వైసిపి అసత్యాలు ప్రచారం చేస్తూ కుట్రలకు పాల్పడ్డారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు అన్నీ తెలుసునని జగన్ తను తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2023-24 రబీకి

మిగతా 6లో



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**డివిజన్ స్థాయిలో అభివృద్ధి అధికారి నిత్యపర్యవేక్షణ ఉండాలి**

**పాత జెడ్పీ కార్యాలయ ఆవరణలో నూతన భవనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రాజబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డివిజన్ స్థాయిలో అభివృద్ధి అధికారి ఉండటం వలన క్షేత్రస్థాయిలో పరిస్థితులపై పర్యవేక్షణ పెరిగి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. పాత జడ్పీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒంగోలు డివిజన్ డెవలప్మెంట్ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, డ్వామా ఏ.పీ.డీ కార్యాలయాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో వినూత్న మార్పులు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో అభివృద్ధిని పరుగులు పెట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు

మిగతా 6లో



## మంత్రి స్వామి ఎమ్మెల్యే ఉగ్ర శుభాకాంక్షలు

కనిగిరి, మేజర్‌న్యూస్: సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి జన్మదిన సందర్భంగా నాయుడుపాలెంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి ఉన్నారు.



ఢిల్లీలో నేషనల్ బిల్డింగ్స్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ చైర్మన్ కేపీ మహాదేవస్వామిని గురువారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్‌బిసిసి కార్పొరేషన్ తరుపున ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒంగోలు అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించాలని కోరారు.



## విద్యార్థులపై దాడి చేయడం హేయం

చీరాల మేజర్‌న్యూస్ : పిఠాపురంలో దళిత విద్యార్థులపై దాడిని ఖండిస్తూ చీరాల తాహశీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలాని మాట్లాడుతూ పిఠాపురంలో దళిత విద్యార్ధులపై అధ్యాపకులు కులం పేరుతో దూషిస్తూ.. వారిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. స్వతంత్రం వచ్చి 70ఏళ్లు దాటిన సమాజంలో ఇంకా కులవివక్ష ప్రోత్సాహించడం దారుణమన్నారు. విద్యార్థులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృతం గాకుండ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ గోపికృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్తార్, ఇబ్రహీం, జిలాని, రాము, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన దివ్యాంగుడు గోగాన ఆదిశేషు

బాపట్ల, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ బుధవారం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులు గోగన ఆదిశేషు, శెట్టివారి రఘులతో ముచ్చటించారు. మార్కాపురానికి చెందిన రఘు, బాపట్లకు చెందిన ఆదిశేషుల జీవనం, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తున్న దివ్యాంగుల జీవితాలు ఎందరికో స్ఫూర్తిగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వారిద్దరికీ జ్ఞాపికలు అందించారు. వారిద్దరూ మాట్లాడుతూ 'కూటమి ప్రభుత్వం పింఛను మొత్తాన్ని పెంచడం మూలంగా తమ జీవనానికి ఒక వెసులుబాటు దొరికింది తెలిపారు. సందర్భంగా కేక్ కట్ చేసి వారికి చించించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి మండలం చక్రాయపాలెం సమీపంలోని నామ్ రహదారిపై బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మణికేశ్వరం గ్రామానికి చెందిన పున్నయ్య మృతి చెందాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు పున్నయ్య(59) ఆటోలో పాలు తీసుకుని కొమ్మాలపాడు సమీపంలోని మిల్క్ డైరీ కి వెళ్లి బుధవారం అర్ధరాత్రి తిరిగి స్వగ్రామం వస్తున్నాడు. చక్రాయపాలెం సమీపంలోకి రాగా రహదారిపై సరైన లైట్లు సంకేతాలు లేకుండా నిలిపి ఉన్న లారీని ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న పున్నయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆ వైపుగా వెళ్లే వారు ప్రమాదాన్ని గుర్తించి క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యుల పరిశీలించగా అతను మృతి చెందినట్లు ప్రకటించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పి.ఎస్.ఐ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

## రాజకీయచాణక్యుడు రోశయ్య సేవలు చిరస్మరణీయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాజకీ య చాణక్యునిగా మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షులు తూను ఓగుంట్ల సాయి బాబా అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర కేంద్రమైన హైదరాబాదు నందలి రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సభలో రోశయ్యకు ఘన నివాళులు అర్పి ంచారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ భారతీయ రాజకీయ నాయకునిగా ఆంధ్రప్రదేశ్ 15వ ముఖ్యమంత్రిగా 2009వ సంవత్సరం నుంచి 2010 సంవత్సరం వరకు ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేశారన్నారు.

# డివిజన్ అధికారి కార్యాలయాల ఏర్పాటు: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం బాపట్లలోని శీలంవారి పాలెంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తరీతిలో వేద పండితుల మంత్రోత్సవాలతో డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాల యమును, సమావేశ మందిరమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించారని ఆయన తెలిపారు. అనంతరం డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత కార్యక్రమాన్ని ఆయన అధికారులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయమును జిల్లా పరిషత్ సాధారణ నిధులు 10% సెక్టోరి యల్ నుండి 15.15 లక్షలతో కార్యాలయం, సమావేశ మందిరం, మరుగుదొడ్లను నవీకరించినందుకు ఖర్చు చేయడమైనది ఆయన తెలిపారు. కార్యాలయ ఏర్పాటు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సంక్షేమ పథకాల అమలుపై నిత్యం పర్యవేక్షణ చేయడానికి ఈ కార్యాలయాలు కీలక కేంద్రాలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పంచాయతీరాజ్ సహాయ సంచాలకులు పి జనార్దన్ రావు, బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి సిహెచ్ విజయలక్ష్మి, వీడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఎమ్మార్వో సలీమా, బాపట్ల ఎంపీడీవో బాబురావు పాల్గొన్నారు.

## హుస్సేన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి



పామూరు, మేజర్‌న్యూస్: వైయస్ ఆర్సీపీ పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ గురు వారం వగ్గంపల్లి గ్రామంలో గంగసాని హుస్సేన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల మధ్య హుస్సేన్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మండల అభివృద్ధికి గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డి నాయకత్వమే అండగా ఉం డాలి ప్రజల అడుగడుగునా సేవలు అందించే నాయకుడు హుస్సేన్ రెడ్డి చిరంజీవి గా ఉండాలి అంటూ కార్యకర్తలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు ఎలికా అచ్చయ్య, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శీను, రెక్కల వెంకటేశ్వర రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పుట్లూరు రవీందర్ రెడ్డి, గుమ్మల వెంకటేశ్వర్లు, తేలుకుట్ల శీను, మద్దులూరు మహేష్, కృష్ణయ్య, షేక్ నాయబ్ రసూల్, షేక్ షరీఫ్, షేక్ చాంద్ బాషా, షేక్ ఖాజా రహమ తుల్లా, షేక్ ఖాజావలి, సయ్యద్ మహమ్మద్ రఫీ, రాగి పిండి తిరుపతయ్య, నారాయణ, విష్ణు, మాధవ, శివ, మహేంద్ర, ఎలేజర్, జైరా వు, పిల్లి బాలనాగిరెడ్డి, బాలసుబ్బయ్య, పోలంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గుమ్మల తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల 103 వజయంతి మహోత్సవం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు బౌద్ధ స్తూపం ఎదుట మినీ ట్యాంక్ బండపై గల విగ్రహాలలో ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి 103వ జయంతి సందర్భముగా వివేకానంద విగ్రహ సాధన కమిటీ నిర్వాహకులు బండారు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భముగా విదేశీ యానం చేసి స్వదేశానికి విచ్చేసిన గొరిపర్తి బోసు, బండారు శ్రీనివాస రావు,మరో పలువు రిని దుశ్శాలువాల తో పూల మాలల తో సత్కరి ంచారు.ఈ కార్యక్రమంలో ముద్దా లీలా మోహన రావు బొలిశెట్టి శ్రీ నివాస రావు,చందలూరి రామ కోటేశ్వరరావు,కటకం సాంబశివ రావు, జొన్నాదుల రామాంజనీ యలు, కౌతరపు పార్థసారధి,కొన్నిపాటి చిదం బర రావు. తిరువీధుల బుల్లిబ్బాయి,ఆకురాతి హను మంతరావు, వంగరనాగేశ్వరావు.చన్నా వెంకట ఉమా మహేశ్వరావు,ఒగ్గి నాగ రాజా,చల్లా శ్రీనివాసరావు . పసుపులేటి శివ రామ ప్రసాద్.బూరెల రామప్రసాదు.రావూరి సత్యన్నారాయణ మూర్తి.కటకం సాంబశివరావు, వేల్పూరు శ్రీనివాస రావు పూలదండలు వేశారు.ఘంటసాల పాటలను ఘంటసాల అభిమానులు ఆలపించారు.

## పరిపాలనాధక్షుడు రోశయ్య: మాజీ ఎంపిపి



వేమూరు, మేజర్‌న్యూస్: దివంగత మాజీ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి ముఖ్య మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతిని ఆయన స్వగ్రామైన వేమూరు లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెయిన్ రోడ్ లో,ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు మాట్లా డుతూ డాక్టర్ కొణిజేటి రోశయ్య పరిపాలన దక్షుడుగా పేరుపొందటమే కాకు ండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేశారన్నారు.అదే రీతిలో వేమూరు గ్రామ అభి వృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలే రన్నారు.కొందరు ఆయన కీర్తిని గుర్తించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్యవైశ్య సంఘం నాయకులు నంబూరు గాంధీ మాట్లాడుతూ డాక్టర్ కొణిజేటి రోశయ్య ఆర్థిక శాఖ మంత్రిగా మంచి పేరు ప్రఖ్యాతలు పొందారని కొనియాడారు.ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదం వెంకటసుబ్బయ్య, తాళ్లూరు శ్రీనివాస్, కొమ్మూరి రమణ, నేరెళ్ల వెంకట సుబ్బారావు, అత్తోట శ్రీనివాస్, నారా యణ,గోనుగుంట్ల మురళి,కొమ్మూరు గోపి,కొలిపాకుల శివశంకర్,నంబూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ

అద్దంకి, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారికి లక్ష తమలపాకులు పూజ గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం గుంటూరుకు చెందిన న్యూ మార్నింగ్ స్టార్ అధినేత పొనకాల శ్రీనివాసరావు ధర్మపత్ని యశోద ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు దంపతులు , ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాసరావు, మరియు ప్రధాన అర్చకులు కోటా లక్ష్మీనారాయణ, అర్చకులు చినబాబు, పెదబాబు , బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా దత్త జయంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం దత్త జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దత్తాత్రేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాశ్వత ఉభయ కర్తలతో సామూహికంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సద్గురు సాయి సేవాసమితి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు 100 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి,కుందురు తిరుపతి రెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు,కార్యదర్శి బాలు ఓబులురెడ్డి,కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు నార్ల పాటి సాంబశివరావు,తంగుటూరి గోవిందరావు, మండ్లా వెంకటేశ్వర్లు, సింగరాజు మాలకొండేశ్వరరావు, వీసీ రామశాస్త్రి, ఏసీ చెంచులు, పెన్నా వెంకటేశ్వర్లు, సభ్యులు బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రాచర్ల నరేష్, పాల్వాది జగదీష్, పాల్వాది జయరాం, చక్కా హేమలత, అద్దంకి సుబ్రహ్మణ్యం, రాచర్ల నరేష్, పేర్ల రమేష్, పైడిమర్రి సుబ్బయ్య, చక్కా కేశవ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల వ్యాప్తంగా మెగా పిటిఎం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో డిసెంబర్ 5వ తేదీన జరుగుతున్న మెగా పేరెంట్ టీచర్ మీట్ గురించి పుల్లలచెరువు మండల విద్యాశాఖ అధికారులు భాస్కరరావు, ఇందిరా ప్రసాద్ గురువారం పత్రికలకు వివరాలు ఇచ్చారు. మండలంలోని ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు వారు వెల్లడించారు. తల్లిదండ్రులకు విద్యార్థుల పరీక్షా పత్రాలు, హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, హెల్త్‌కార్డులు అందజేయడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యంగా ఉంది. కొత్త మూల్యాంకన విధానంలో వచ్చిన మార్కులు, విద్యార్థి చదువు స్థాయి, వారి వ్యక్తిగత ప్రతిభ, ప్రవర్తన,సామాజిక భావోద్వేగ నైపుణ్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా తల్లిదండ్రులకు వివరి



ంచనున్నారు. తల్లిదండ్రుల్లో అవగాహన పెంచేందుకు 'లీప్ యాప్'ను వారి మొబైల్లో ఇన్‌స్టాల్ చేయించడం ఈ కార్యక్రమంలో ముఖ్యాంశమని భాస్కరరావు, ఇందిరా ప్రసాద్ తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంటింగ్, నిపుణ్ ఆంధ్ర లక్ష్యాలకు సంబంధించిన వీడియోలు తల్లిదండ్రులకు పిల్లల భద్రత,చదువు పురోగతిని అర్థం చేసుకోవడంలో దోహదం చేస్తాయని వారు పేర్కొన్నారు. పాఠశాలలు పండుగ వాతావరణంలో మెగా పీటీఎంకు సిద్ధమయ్యాయి. ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామ పెద్దలు పాల్గొని పాఠశాలల అభివృద్ధి, సమస్యలు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై చర్చించనున్నారు. పిల్లలు స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రికలు తల్లిదండ్రుల్లో విశేష స్పందనను రేకెత్తిస్తున్నాయి. అదేవిధంగా పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన సన్నద్ధత, వచ్చే వంద రోజుల ప్రణాళికపై ప్రత్యేకంగా ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల చర్చలు జరగనున్నయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.



## పేస్ అధ్యాపకురాలకు డాక్టరేట్ ప్రదానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విభాగానికి సంబంధించిన షేక్ హీనా కౌసర్‌కి చెన్నైకి చెందిన సత్యభామ యూనివర్సిటీ వారు హైబ్రిడ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఆండ్రాయిడ్ మాల్వేర్ డిటెక్షన్ యూజింగ్ స్టాటిక్ అండ్ డైనమిక్ డీప్ బిహేవియల్ ఎనాలసిస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను షేక్ హీనా కౌసర్‌కి డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, డాక్టరేట్ పొందిన షేక్ హీనా కౌసర్‌ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రమణ బాబు, డీన్ ట్రైనింగ్ అని ప్లేస్మెంట్స్ రూప అక్కేష్, అధ్యాపకులు డాక్టరేట్ పొందిన హీనా కౌసర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవాలయ నిర్మాణానికి నిధుల విడుదలపై గ్రామస్తుల హర్షం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన పునర్నిర్మాణానికి 1.76 కోట్ల రూపాయల నిధులు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని కామన్ గుడ్ ఫండ్ నిధుల నుంచి విడుదలైనట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యక్తిగత సహాయకులు కుక్కపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు నిధుల విడుదలపై గ్రామస్తులు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్తే తెలప్రోలు శ్రీనివాసరావు కుందుర్తి సురేష్ కృష్ణ అన్నా లీల ప్రసాద్ కొప్పక కొండలు మోటుపల్లి వాసు తదితరులు హర్షం వ్యక్తం చేశారు నిధుల విడుదలలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## పాఠశాలలో ఎస్‌జిటికు దరఖాస్తు చేసుకోవాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఎస్జీడి పోస్టు కొరకు విద్యావంతులైన ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు ఈ అవకాశం ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి నాగేంద్ర పేర్కొన్నారు విద్యా కమిషన్ ఆదేశాల మేరకు కామేపల్లి ప్రాథమిక పాఠశాలకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ నమోదు చేసుకోవచ్చని ఇచ్చిన ఆమోదంతో తెలియజేయడమైందని ఆయన సందర్భంగా తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉంటే టిటిసి గానీ బీఈడీ పట్టా ఉండాలని టెట్లో క్వారీపై అయి ఉండాలన్నారు. అరకులైన ఉపాధ్యాయులకు శిక్షణ పొందిన యువతి యువకులకు ఈనెల 5వ తేదీ సాయంత్రం లోపు తమ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఎంపికైన ఎస్జిటి గౌరవ వేతనం నెలకు పదివేల రూపాయలు అందిస్తారని యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మూడు కుటుంబాలకు మానవత ఆసరా




దర్శి, మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సంస్థ మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి ఆసరాగా నిలిచింది. మానవత ఆత్మీయ సహకారం ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ముగ్గురికి రూ.15వేలు చెక్కుల రూపంలో అంద చేశారు. దర్శి పట్టణం, పడమటి బజార్ నందు నివాసముండే 30సం.ల యువకుడు కోడూరి వెంకట నారాయణ కాలు విరిగి మంచంలో ఉన్నాడు. వైద్య ఖర్చులకు,తాళ్లూరు మండలం, వెలుగువారి పాలెం వాస్తవ్యురాలు ఆలూరి శ్రావణి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆమె కుటుంబ సభ్యులకు ఐదు వేలు, దర్శి పట్టణం బాలాజీ వెంచర్ దగ్గరలో నివాసముండే అడుగుల శ్రీనివాసులు ఈమధ్య బండిపై నుండి పడి తలకు బలమైన గాయమై గుంటూరు ఆసుపత్రిలో ఉన్నాడు. వైద్య ఖర్చుల కొరకు అతని కుటుంబ సభ్యులకు 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ ధనిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు చీదేళ్ల బసవయ్య, కార్యదర్శి గొర్రెపాటి వేణు, ట్రెజరర్ చింతా తిరుపతి రెడ్డి, డైరెక్టర్స్ ఎస్.కె ఖాదర్ మస్తాన్, రామకోటిరెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రోశారావ్, సభ్యులు నాగరాజు, వెంకట్రావు, కర్ణా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించిన అధికారులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్:మండలంలోని పులిపాడు తండా గ్రామాల్లో గల మంచినీటి ట్యాంకులను ఎఈఏ హనుమాన్ బాబు శుభ్రం చేయించారు. జల రక్ష మాస కార్యక్రమంలో భాగంగా ముండ్లమూరు మండలం నందు డిసెంబర్ నెల మొత్తం వాటర్ ట్యాంక్‌లు ఓహెచ్ఎస్ఆర్, జిఎల్ఎస్ఆర్ 55 ఉన్నవన్నీ క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. వాటి పరిసర ప్రాంతాలు శుభ్రం చేయించారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పులిపాడు, బృందావనం తండా గ్రామాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్ ఏఈ హనుమాన్ బాబు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దర్శి అభివృద్ధే నా ఆకాంక్ష

### డాక్టర్ కడియాల లలిత్‌సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే అన్న ఎన్టీఆర్ నినాదంతో పనిచేస్తామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు తెలిపారు. దర్శి ప్రాంతం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందాలని, ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని తెలుగుదేశం పార్టీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆకాక్షించారు. ఈ మేరకు డాక్టర్ కడియాల తన జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావు, దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కుటుంబ



సభ్యులతో కలిసి కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్శి ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరినట్టు డాక్టర్ కడియాల తెలిపారు.

## 13న జాతీయ లోక్ అదాలత్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న గిద్దలూరు కోర్ట్‌లో జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కక్షిదారులకు అవగాహన కల్పిం చాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఆరు మండలాల పోలీస్ అధికారులకు తెలియజేశారు.

## బ్రహ్మశ్రీ నూతలపాటి వీరబ్రహ్మాచార్యులకు సత్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఉప్పులూరి చిన్న బ్రహ్మయ్యాచార్యులు సహకారంతో బ్రహ్మశ్రీ నూతలపాటి వీరబ్రహ్మాచార్యులుకి ఘనంగా సత్కారం చేసి కార్యనిర్వాహక అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేల్పూరి రామారావు చేతుల మీదుగా వృద్ధాప్య పెన్షన్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ కడియంపాటి గౌరీశంకర్, కోశాధికారి బ్రహ్మశ్రీ నూతక్కి శివకృష్ణమా చార్యులు, పరిషత్ కవి వరేణ్యులు బ్రహ్మశ్రీ ఇంకొల్లు మధుసూదనాచార్య, బ్రహ్మశ్రీ పాలెపు వెంకటేశ్వర శర్మ, బ్రహ్మశ్రీ నల్లపాటి కుమారస్వామి శర్మ భాగవతార్, బ్రహ్మశ్రీ ప్రత్తిపాటి విశ్వబ్రహ్మాచార్యులు, బ్రహ్మశ్రీ తణుకు కుమార్, తదితర సంఘీయులు పాల్గొన్నారు. సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

**మునిసిపల్ కార్యాలయము - అద్దంకి**

ఆర్.ఓ.సి.నెం. : 153/2019/ఏ1 తేది : 04-12-2025

**షాపింగ్ కాంప్లెక్స్ షాపుల అద్దె కిచ్చుటకు - బహిరంగ వేలంపాట ప్రకటన**

అద్దంకి పురపాలక సంఘము షాపింగ్ కాంప్లెక్‌లోని షాపు నెం. : 03 (బిసి రిజర్వ్‌డ్) & 08/ఏ (జెనరల్) నకు మూడు సంవత్సరముల కాలమునకు అద్దెకిచ్చుటకు వేలం పాట తేది : 18-12-2025 ఉదయం 11.00 గంటలకు అద్దంకి మునిసిపల్ కార్యాలయము నందు నిర్వహించబడును. సదరు పాటలో పాల్గొన దలచినవారు రూ. 2,00,000/-లు సాల్వేన్సీ సర్టిఫికేట్‌తో పాటు 25,000/-లు దరావత్తు సొమ్మును వేలంపాట సమయములో చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి యున్నది.

సదరు వేలంపాటలను ఆమోదించుటకు గాని మరియు రద్దుపరచుటకు గాని కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన వివరములు కార్యాలయము పని వేళలలో సంప్రదించగలరు.

సం// కమీషనరు
అద్దంకి పురపాలక సంఘము

# రైతు ఆదాయం పెంచడమే మా లక్ష్యం

- రెండవ విడతలో 6.28 కోట్లతో 314 గోకులం షెడ్లు
- గ్రామీణ కుటుంబాల ఆర్థిక బలం పెంచేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పం
- గోకులం షెడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: రైతు ఆదాయం పెంచడమే మా లక్ష్యం రైతు కుటుంబం బలపడితేనే ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ ఆలోచనతోనే వరుసగా గోకులం ప్రాజెక్టులు అమలు చేస్తున్నాం అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కోడిగుంపల గ్రామంలో గోకులం షెడ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పశు సంవర్ధన పాల ఉత్పత్తి అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన గోకులం ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. రైతు పాలకార్మిక కుటుంబాల ఆదాయాన్ని మరింత పెంచే లక్ష్యంతో 2వ విడతలో 6.28 కోట్ల నిధులతో 314 గోకులం షెడ్లు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్, ఎంపీడీవో బ్రహ్మయ్య, అయ్యవారిపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షు మార్నేని రామకృష్ణ, పునుగుపాటి మల్యాద్రి, కొప్పుల్లి నాగేశ్వర రావు, కొప్పుల్లి నాగరాజు, ఇర్రి కోటిరెడ్డి, కందుల రాజేంద్ర, అంచూరి వెంకటరెడ్డి, చీమలదిన్నె రవీంద్ర, జింకా మధు, బాసు శ్రీను, టి.నరసింహ, బి.చౌదరి, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌హెచ్ 216 విస్తరింపజేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి ఎన్ హెచ్ 216 విస్తరణ పై డిపిఆర్ కోసం కన్సల్టెంట్ నియామకా నికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కారీ ని గురువారం న్యూఢిల్లీలో లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మర్యాదపూ ర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాపట్ల పార్లమెంటు పరిధిలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 216 విస్తరణ పనులు వేగవంతం అయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక అభివృద్ధికి తీరప్రాంత పర్యాటకానికి సహకరిస్తుం దని కేంద్రమంత్రికి వివరించడం జరిగిందన్నారు. నితిన్ గట్కారి కూడా సాను కూలంగా స్పందించి జాతీయ రహదా రి ప్రాజెక్టు పనుల ను త్వరగా ప్రారంభించడానికి అవసర మైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# దర్శిలో అంబరాన్నంటిన సాగర్ జన్మదిన సంబరాలు





దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల తీర్చే యువ నాయకుడు అభివృద్ధి కొరకు శ్రమించే శ్రామికుడు ప్రజల కొరకు పరితపించే ప్రజానాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అని టిడిపి నేతలు అన్నారు. తెలుగుదేశం పార్టీ యువ నేత డైనమిక్ లీడర్ మన అందరి అభిమాన నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు గురువారం దర్శి పట్టణంలో గడియార స్తంభం వద్ద ముఖ్య అతిథులు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కడియాల రమేష్ పాల్గొని ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ నారపుశెట్టి శ్రీరాములు విగ్ర హాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి డాక్టర్ లలిత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కూటమి శ్రేణులు కోలాహలంగా.. జై కడియాల... జై గొట్టిపాటి... అంటూ నినాదాలతో మారుమోగించి అందరికీ అభిమాన పాత్రుడుగా ఉంటూ దరిశి అభివృద్ధిలో ముందుంటున్న అభిమాన నాయకుడు కడియాలకు హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసారు. పట్టణంలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలతో అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి, కురిచేడు మండల పార్టీల అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ స్టీవెన్, శోభరాణి, వార్డ్ కౌన్సిలర్లు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జలు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సినీ హీరో సజ్జా తేజను కలిసిన బ్రహ్మం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగు సినీ హీరో సజ్జ తేజను జనసేన పార్టీ నాయకులు సోమరవుతు బ్రహ్మం మర్యాదపూర్వకంగా నో హోటల్ లో కలిశారు.ఈ సందర్భంగా తిరుమల..తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని తేజకు బ్రహ్మం అందించారు.ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ ఇంద్ర, హనుమాన్,మిరాకిల్ తదితర సినిమాల్లో నటించిన మీరు రానున్న రోజుల్లో మరి ంతగా అభివృద్ధి చెంది పలు సినిమాలలో నటించి తెలుగు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించాలని కోరాన న్నారు. అదేవిధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఆయ న అండగా ఉండాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు.

# డిఎల్‌డిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే






కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద డిఎల్డిఓ నూతన భవనాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ డిఎల్డిఓ కార్యాలయాలు ఏర్పాటు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. క్షేత్ర స్థాయిలో అభివృద్ధిని పరుగులు పెట్టించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు అధికారులు పనిచేయాలన్నారు. డిఎల్డివో శ్రీనివాసరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా చిత్తూరు నుంచి ప్రారంభించి అనంతరం ఆయన ప్రసంగాన్ని అధికారులు ,ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, డిఎల్డివో కె.శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, ఎమ్.చెంచిరెడ్డి, బాలు ఓబులు రెడ్డి, నాగిరెడ్డి, షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, ఎంపిడిఓలు, పంచాయితీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపిడిఓలు పాల్గొన్నారు.



## మంత్రి స్వామికి గొట్టిపాటి లక్ష్మి దంపతులు జన్మదిన శుభాకాంక్షలు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదిన సందర్భంగా తిరుపతిలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మంత్రి స్వామికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,



శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి డాక్టర్ లలిత్ సాగర్‌కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.



## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

సూర్య ప్రతినిధి, బాపట్ల, మేజర్‌న్యూస్: యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ చెప్పారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో న్యూ వి సి హాల్ నందు జాబ్ మేళా వాల్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 09-12-2025 మంగళవారం, అద్దంకి నియోజకవర్గంలో 12 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించబడనున్నట్లు ఆయన తెలిపారు. జాబ్ మేళాలో విభిన్న రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి మాధవి, జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్ బేగాల, ఏడీఎస్డీ రవికిరణ్, డీఎంహెచ్ఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వైభవంగా శంకర విద్యాలయ 109వ వార్షికోత్సవ ఉత్సవాలు



బాపట్ల మేజర్‌న్యూస్: వేద, స్మార్త, గురుకుల సం ప్రదాయాలను ప్రతిష్ఠాత్మకంగా కొనసాగిస్తూ బాపట్లలో ధార్మిక, ఆధ్యాత్మిక విద్యకు కేంద్రబిందువుగా నిలిచిన శ్రీ శంకర విద్యాలయం ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ జయ ంతి మహోత్సవాలు శంకర్ విద్యాలయ 109వ వార్షికో త్సవం ఉత్సవాలు వైభవోపేతమైన కార్యక్రమాలు నిర్వ హించబడుయి.

### శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి లక్ష బిల్వార్చన

ఈ గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని భక్తిశ్ర ద్ధలతో లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించబడింది. విద్యాలయ కమిటీ సభ్యులు, గురువులు, విద్యార్థులు మంత్రోచ్చారణలతో పాల్గొని కార్యక్రమాన్ని వైభవోపేతం గా నిర్వహించారు.సాయంత్రం ప్రముఖ కళాకారిణి అచ్యుతాని నవ్య లక్ష్మీ శిరీష భక్తి సంగీత కార్యక్రమం ఆధ్యాత్మికానందాన్ని పంచింది. భజనలు, కీర్తనలు మరియు దివ్యగానంతో భక్తి ప్రవచనం చేశారు.




# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సీజన్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో సీజనల్ వ్యాధులు, వరిధాన్యసేకరణ, ఎరువులసరఫరా, ప్రభుత్వ సేవలపై ప్రజా స్పందన తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో సీజన్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాల్లో పారిశుధ్యంతో పాటు సురక్షితమైన త్రాగు నీటిని ప్రజలకు సరఫరాచేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో వరి ధాన్యసేకరణ చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్లకు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు, దేవాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, రేవిన్యూ శాఖలలో సేవల గురించి సర్వేలో ప్రజలు అసంతృప్తి వ్యక్తంచేశారని ఆయన చెప్పారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందే విధంగా అధికారులు పనిచేయాలనిఆయన చెప్పారు. ప్రకాశం జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, మార్కెట్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయశాఖ జె.డి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## డిడిఓ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాయవరం గ్రామం నందు మార్కాపురం డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని, రాష్ట్రంలోని 77డిడిఓ ఆఫీసులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారులు, స్థానిక మండల అధికారులు పాల్గొన్నారు.




# నేరాలను నియంత్రించాలి

## పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి
## మాదక ద్రవ్యాల ఉనికి లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలి
## ఫోక్సో కేసుల విచారణ వేగవంతం చేయాలి
## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేరాలను నియంత్రించాలి, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒంగోలు, దర్శి, కనిగిరి, మార్కాపురం సబ్ డివిజన్‌ల డీఎస్పీ, సీఐ, ఎస్సైలతో జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా కేసుల సత్వర పరిష్కారంకు దోహదపడే విధంగా తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సమావేశంలో గ్రేవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని, సమగ్ర దర్యాప్తు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను అరెస్ట్ చేసే విధంగా, తగిన సాక్ష్యాధారాలతో కోర్టులో నిర్ణీత సమయంలో కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేయడంతో పాటు, కేసుల్లో శిక్షాశాతం పెంచేందుకు ఎక్కువ కృషి చేయాలని సూచించారు. సంవత్సరం ముగింపు సందర్భంగా పెండింగ్ కేసులను త్వరితగతంగా తగ్గించాలన్నారు. రానున్న లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను లిస్టు అవుట్ చేసి, ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గంజాయి పెండింగు కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ముద్దాయిలను అరెస్ట్ చేయాలని, గంజాయి రవాణా చేసేవారు, రిసీవ్ చేసుకునే వారితో పాటు లోకల్ పెడ్లర్స్ గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పదేపదే నేరాలకు పాల్పడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నవారిని అలాగే గంజాయి కేసుల్లో ఉన్న ముద్దాయిలపై అధికారులతో సమీక్షించి, వీరిపై పీడీ చట్టం అమలు చేయుటకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్బి డిఎస్పీ చిరంజీవి, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, మార్కాపురం డిఎస్పీ యు. నాగరాజు, కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, డిసిఆర్‌బి సిఐ దేవ ప్రభాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



## తిరుపతిలో సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతిలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ సాగర్ కుటుంబ సభ్యులతో కలసి ఆయన జన్మదినం నాడు కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వెళ్లారు. అక్కడ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కు దర్శి టిడిపి నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాగర్‌కు దర్శి సొసైటీ అధ్యక్షులు కలవకులం చంద్రశేఖర్, నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, శంకరాపురం గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, వేములబండ టిడిపి నాయకులు దిరిశాల శ్రీనివాసరావు, కొర్రపాటి బుచ్చిబాబు డాక్టర్ సాగర్‌ను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రపంచ టాప్ 2 శాస్త్రవేత్తల జాబితాలో డా.కె.గురుశంకర్ ఎంపిక



మార్కాపురం, మేజర్‌న్యూస్: కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం విద్యా ప్రగతికి మరో ప్రతిష్ఠాత్మక విజయాన్ని అందుకుంది. ఈనెల విడుదలైన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ –ఎల్సేవియర్ సంయుక్త గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో, కిట్స్‌లో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా.కె.గురుశంకర్ ప్రపంచంలోని టాప్2 శాస్త్రవేత్తల జాబితాలో చోటు దక్కించుకున్నారు. రసాయన శాస్త్రంలో, ముఖ్యంగా ఇనార్గానిక్, న్యూక్లియర్ కెమిస్ట్రీ రంగాల్లో డా. గురుశంకర్ చేసిన పరిశోధనల సమగ్ర ప్రభావం, ఉపరంగ ర్యాంకులు వంటి అంతర్జాతీయ మెట్రిక్స్ ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. ప్రపంచస్థాయి శాస్త్రీయ పరిశోధనల మధ్య భారత వైజ్ఞానికుల ప్రాతినిధ్యాన్ని బలపరిచే విధంగా ఈ ర్యాంకింగ్ నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అభినందిస్తూ సెక్రటరీ శ్రీకృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రపంచస్థాయి శాస్త్రీయ వేదికపై మా అధ్యాపకులు గుర్తింపు పొందడం కిట్స్ కళాశాలకు గర్వకారణం. ప్రిన్సిపాల్ డా.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ గుర్తింపుతో కిట్స్ విద్యా–పరిశోధన రంగాలలో మరింత స్థాయి పెంచుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. డా.గురుశంకర్‌కి మేనేజ్‌మెంట్, అధ్యాపకులు, విద్యార్థులు హృదయపూర్వకంగా సత్కరించి అభినందనలు తెలిపి భవిష్యత్తు పరిశోధనలకు శుభాకాంక్షలు అందజేశారు.

## గోకులం షెడ్లు పశుపోషకులకు ఎంతో ఉపయోగకరం: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: గోకులంషెడ్లు పశుపోషకులకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లూరు గ్రామంలో గోకులం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా కనిగిరి నియోజకవర్గానికి 314గోకులం షెడ్లకు 6.28కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. గోకులం షెడ్లు నిర్మాణానికి ప్రభుత్వం 90శాతం సబ్సిడీ క్రింద నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గోకులం షెడ్లను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం, ఎంపిడిఓ అబ్దుల్ ఖాదర్, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, నాయకులు బాలు ఓబులరెడ్డి, ఎమ్ చెంచిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## సబ్ జైలు తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైల్ ను ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ షేక్.ఇబ్రహీం షరీఫ్ తనిఖీ చేశారు. జైల్లో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరములు అడిగి తెలుసుకున్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు, మార్పు రావడం కోసం జైలులో ఉంచుతారని, జైలు జీవితమును అనుభవించిన తర్వాత మంచి పౌరులుగా మారి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును త్రాగుడు మొదలగు వ్యసనాలకు ఖర్చు చేసి, ఒంటిని, ఇంటిని గుల్ల చేసుకోవద్దన్నారు. మద్యం త్రాగి మోటార్ వాహనములను నడిపితే చట్టరీత్యా నేరమన్నారు. అరెస్టు, బెయిల్, షూరిటీలు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. జైల్‌లో అందుకున్న సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఖైదీలకు ఆహారంను అందించటానికై సప్లై చేసిన బియ్యము, సరుకుల నాణ్యతను పరిశీలించారు. జైలు పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరెండేంట్ యూ.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎన్.అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది, విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు.

## యువత వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలి

### విద్యార్థుల ప్రాజెక్టు నమూనాలను పరిశీలించిన కలెక్టర్ పి.రాజాబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేటి యువత ఆలోచనలు, మేధోసంపత్తి సమాజంలో నెలకొని ఉన్న సమస్యలకు పరిష్కార దిశగా ఉండటంతో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ట్రిబుల్ ఐటి, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఐడియా టు ఇంపాక్ట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు నమూనాలను జిల్లా కలెక్టర్ ఆసక్తితో తిలకించడంతో పాటు ప్రాజెక్టు పనిచేయు విధానాన్ని విద్యార్థుల నుండి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి యువత ఆలోచనలు, మేధోసంపత్తి సమాజంలో నెలకొని వున్న సమస్యలకు పరిష్కార దిశగా ఉండటంతో పాటు సమాజానికి ఉపయో గపడేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డివిఆర్ మూర్తి, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి రవి తేజ, సిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ట్రిబుల్ ఐటి కళాశాల విద్యార్థులు, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలి



సూర్యప్రతినిధి, బాపట్ల: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, ఎరువుల లభ్యత, సీజనల్ వ్యాధుల నియంత్రణ ఇతర ప్రాధాన్యత ఆరోగ్య అంశాలు, పాజిటివ్ పబ్లిక్ పెరస్పన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. బాపట్ల నుండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ స్థానిక కలెక్టరేట్లోని మినీ వీక్షణ సమావేశం మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సంధ్బంగా సిఎస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎక్కడా గోనె సంచులు కొరత లేకుండా చూడాలన్నారు. జాయింట్ కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి జమీర్ భాష,డి. ఏం సివిల్ సప్లై శ్రీలక్ష్మి, డిఎం మార్క్ ఫ్రెడ్ కరుణ శ్రీ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు

# ఘనంగా మంత్రి స్వామి జన్మదిన వేడుకలు





కొండేపి, మేజర్‌న్యూస్:మండలంలోని పెద్ద కండ్లగుంట గ్రామంలో గురువారం రాష్ట్ర మంత్రి వర్యులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ డోలశ్రీ బాలవీరాంజనేయస్వామి పుట్టినరోజు వేడుకలను యువ నాయకులు మేడిద గంగయ్య (విష్ణు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 50 మంది మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు కొల్లా మోహన్, కొల్లూరి మల్లిఖార్జునరావు, పున్నయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి స్వామికి జన్మదిన వేడుకలు తెలిపిన కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి గురువారం జన్మదిన వేడుకలు తూర్పు నాయుడుపాలెం స్వగృహంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు పుష్పగుంచంతో మంత్రి స్వామికి జన్మదిన వేడుకలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందంటే అది టిడిపి హయాంలోనే సాధ్యపడిందన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మరోసారి మంత్రిగా చేపట్టిన డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి కొండేపి నియోజకవర్గంలో ప్రజల హృదయాలలో చిర స్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి మన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అని పేర్కొన్నారు. ఎటువంటి మరి ఎన్నో జన్మదినం వేడుకలు జరుపుకుంటూ మరో ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటే కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరు రాంబాబు ఆకర్షించారు. అలాగే అధికారులు మండల పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో మంత్రి స్వామికి ఘనంగా శాలువాతో సత్కరించారు.

# తెలుగు జాతి ఉన్నంతకాలం ఘంటసాల పాట అజరామరం: డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: తెలుగు జాతి ఉన్నంత కాలం ఘంటసాల పాట ఉంటుందనే ప్రసిద్ధి పొందారని డాక్టర్ మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. స్థానిక చీమకుర్తి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గానగంధర్వుడు ఘంటసాల 103వ జయంతి వేడుకలు శ్రీ అభయసేవా సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఘంటసాల విగ్రహానికి డాక్టర్ మద్దాళి మాధవరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడుతూ తెలుగు పాటకి ఘంటసాల చిరునామా అని, భగవద్గీతను శ్రావ్యంగా ఆలపించిన ఘంటసాల తెలుగు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన ధన్యజీవి అని కొనియాడారు. ఆణిముత్యాలు లాంటి ఎన్నో పాటలతో ప్రేక్షకులను రంజింపజేసిన గొప్ప గానగంధర్వుడు ఘంటసాల ఎన్నో ప్రజాదరణ పొందిన పాటలు పాడారన్నారు. ఘంటసాల జయంతి సందర్భంగా విద్యానికేతన్ లో పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను డాక్టర్ మద్దాలి మాధవరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలూరి చిరంజీవి, కోటేశ్వరరావు, వెంకటేష్, విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కళాకారులు శివయ్య, శిరీషలను ఘనంగా సన్మానించారు.

## రైతుల్ని మోసం చేసిన చరిత్ర జగన్‌ది

**మొదటి పేజీ తరువాయి** సంబంధించిన ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం వదిలేస్తే , ప్రస్తుత కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుని ఆ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి చేర్చిందని గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు ఆత్మహత్యల కుటుంబాలకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఆలస్యం లేకుండా మంజూరు చేసిందని ఏలూరి వివరించారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రెండు లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా చెల్లించామని చెప్పారు. పంట బీమా పేరుతో రైతులను నిరాశపరిచిన వైఎస్సార్సీపీ రూ.1,990 కోట్ల ప్రీమియం కూడా చెల్లించకపోవడం వల్ల క్లెయిమ్‌లు రాకుండా చేశారని విమర్శించారు.

**ఏడు దేవాలయాలకు రూ.8.40 కోట్లు మంజూరు**

పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో రాష్ట్ర ప్రభుత్వం ఏడు దేవాలయాల పునర్మాణానికి రూ.8.40 కోట్ల సిజిఎఫ్ నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సి జి ఎఫ్ నిధులు (కామన్ గుడ్ ఫండ్) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ, కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో పర్చూరు నియోజకవర్గంలో పలు ఆలయాలు పూర్వవైభవం సంతరించుకోనున్నాయి. పర్చూరులోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.75కోట్లు, భీమేశ్వరాలయానికి రూ.1.50 కోట్లు, దేవరపల్లిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.00 కోట్లు, గర్నెపూడి లోని విగ్నేశ్వర, విశ్వేశ్వర ఆలయాలకు రూ.1.00 కోట్లు, అనంతవరంలోని వేణుగోపాలస్వామి ఆలయం రూ.1.05 కోట్లు , సురవరపుపల్లి లోని చెన్నకేశవ దేవాలయానికి రూ. 1.05కోట్లు, సంతరావూరులోని శ్రీరామలింగేశ్వర ఆలయానికి రూ.1.05కోట్లు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డిలకు నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. ఇందులో భాగంగానే ఎంపీడీవోలకు ప్రమోషన్లు ఇచ్చి డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా బాధ్యతలను అప్పగించిందన్నారు. దీని ద్వారా ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఎంపీడీవోలకు ప్రమోషన్లు లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి అన్నారు. దీనికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ల కార్యాలయాలను చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించి, అనంతరం ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని కలెక్టర్, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు వీక్షించారు.ఈ ప్రారంభోత్సవంలో డిపిఓ వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్, జడ్పీ సీఈవో జాలమ్మ (ఇంచార్జ్), ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిఎల్‌డివో సువార్త, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు:**ఎంపీడీవోలుగా నియమితులై 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నప్పటికీ ఎంపీడీవోలుగానే కొనసాగుతున్న తమకు ప్రత్యేక గుర్తింపు లభించేలా ప్రమోషన్లు ఇచ్చిన ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్‌కు మార్కాపురం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాలునాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం నుంచి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఉప ముఖ్యమంత్రితో మాట్లాడారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి పనుల్లో వేగం పెరిగేలా చూస్తామన్నారు.

## జల రక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జల రక్ష మాసంగా డిసెంబర్ మాసాన్ని ప్రకటించినందున అందులో భాగంగా గురు వారం నల్లగుంట్ల గ్రామంలో స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం, డిప్యూటీ ఎంపిడిఓ జెసిహెచ్ చెన్నారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులతో కలసి చేపట్టిన పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలలోని వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి, ట్యాంక్‌ను నీటితో నింపి, నీటిని క్లోరి నేషన్ చేయించి, ఆ నీటిని పరీక్షలు చేయించడం జరిగింది. అలాగే పరిసర ప్రాంతాలలో పారిశుధ్య ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు రక్షిత మంచి నీటిని ఎక్కడ కలుషితం కాకుండా, దుర్వినియోగం చేయకుండా జల రక్ష మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి ఖాజా, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నాగబ్రహ్మారెడ్డిని అభినందించిన ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల

పోలీస్ సిబ్బంది క్రీడల్లో కూడా సత్తా చాటాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డిని గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అభినందించారు. బాపట్ల జిల్లా పిజిఆర్ఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో 2025 నవంబర్ 21 నుండి 23 వరకు నిర్వహించిన 21వ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ %–% 2025లో పాల్గొన్నారు. 400 మీటర్ల ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్ ను



6.44 నిమిషాలలో పూర్తి చేసి బ్రాంజ్ మెడల్‌ను సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడం అభినందనీయమన్నారు. గతంలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని 15 మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారని పేర్కొన్నారు. ఎంతో పట్టుదల, కృషి, సాధన ఉంటేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే స్విమ్మింగ్ పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని సులభంగా జయించవచ్చని, క్రీడల వల్ల శరీరం దృఢంగా మారడంతోపాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వారు బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని క్రీడా పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.



## బెంగళూరులో గంగసాని జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: వైయస్ఆర్సీపీ పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం బెంగళూరు ఘనంగా నిర్వహించారు. ఖాదర్బాషా అధ్వర్యంలో ఆయన పిజిలో వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో సలాం ఖాజా మొహిద్దీన్, నల్లమాడుగుల ఖాజావాలి, నజీర్, ఆంజనేయులు, హరీష్, సిద్దావటం వెంకటేశ్వర్లు రెడ్డి తదితులు పాల్గొన్నారు.

## చెత్త నిల్వ కేంద్రాల్లో చెత్తను వెంటనే తరలించాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: చెత్త నిల్వ కేంద్రాలలో చెత్తను వెంటనే తరలించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వర రావు సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని కె.పల్లెపాలెం ఎస్‌డబ్ల్యూపిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, కె.పల్లెపాలెం గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపరిధిలో ఉన్న (చెత్త నిల్వ ప్రదేశాలు)ను గుర్తించి, వాటిని ప్రోక్లైన్, ట్రాక్టర్ ద్వారా వెంటనే తొలగించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా–చెత్త రహిత గ్రామంగా ప్రకటించేందుకు అవసరమైన అన్ని పరిశుభ్రత చర్యలను యుద్ధ



ప్రాతిపదికన తక్షణమే అమలు చేయాలని సూచించారు. ప్రజలకు శుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో వేణు గోపాలకృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి సంపత్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులను ప్రేమతో అందరించాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం ఎంపీపీఎస్ మొయిన్ భవిత సెంటర్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. దివ్యాంగుల నైపుణ్యాలను పెంపొందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంఈవో అజయ్ బాబు అన్నారు. భవిత కేంద్రాల సదుపాయాలను వినియోగించుకోవాలని హెచ్ఎం శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుమారగిరి ఆలయం చుట్టూ గిరిప్రదక్షిణ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకంలోని రాతి శిలా శ్రీ చక్రంపై రాక్షస శివ భక్తులు నిర్మించిన ఏకైక క్షేత్రం శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రం శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఉపవాసాలతో గురువారం గిరిప్రదక్షిణ ఘనంగా జరిగింది.. మండలంలోని 24 గ్రామపంచాయతీలోని భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొనడం చెప్పుకోదగిన విశేషం. భారతదేశంలోనే బ్రహ్మసూత్రాలు కలిగిన శివలింగాలు ఆనాడు రాజులు ఋషులు మునులు ప్రతిష్టించారు. అందువలన త్రిపురాంతకం క్షేత్రంలో గిరిప్రదక్షిణ ఒకసారి చేస్తే తమిళనాడులోని అరుణాచలంలో మూడుసార్లు గిరిప్రదక్షిణ చేసినట్లు



అవుతుందని పురాణ ప్రతీతి. అందువలన వందల సంఖ్యలో ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వం నారాయణ శర్మ మరికొందరు స్వచ్ఛందంగా పాల్గొనే భక్తులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు కాగా ప్రతినెలా పౌర్ణమి రోజున ఉదయమే ఇదేవిధంగా గిరిప్రదక్షిణ జరుగుతుందని నారాయణ శర్మ మరికొందరు భక్తులు తెలిపారు.

# పరామర్శకు బయలుదేరి మృత్యుఒడికి..

- కారు టైరు పేలి ప్రమాదం
- ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- మృతుడు హైదరాబాద్‌లో టీవీ9 వీడియో ఎడిటర్‌గా గుర్తింపు
- కేసు దర్యాప్తు చేస్తున్న కారంచేడు ఎస్సై ఖాదర్ భాషా

చీరాల, మేజర్‌న్యూస్: బంధువుల మృతి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన హృదయ విదారక సంఘటన బాపట్ల జిల్లా చీరాల,కారంచేడు నూతన జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. మృతుని సోదరుడు ముంగుర జాన్ సిల్వెస్టర్ అందించిన వివరాల ప్రకారం%ా%చీరాల సంపత్ నగర్ కాలనీ కు చెంది హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ముంగుర కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు మనోహర్ రాజు (45), నిరీక్షణ రాజు, జాన్ సిల్వెస్టర్ చీరాల మండలం వాడరేవులో బంధువు ముంగుర నాగరాజు బుధవారం మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి కారులో బయలుదేరారు. కారును నిరీక్షణ రాజు నడుపుతున్నారు. కారంచేడు సమీపానికి చేరుకున్న సమయంలో కారు రన్నింగ్‌లో ఉండగానే టైరు అకస్మాత్తుగా



పేలిపోవడంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సీట్‌బెల్ట్ పెట్టుకున్నప్పటికీ పెద్ద అన్నయ్య మనోహర్ రాజు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అన్నదమ్ములైన నిరీక్షణ రాజు, జాన్ సిల్వెస్టర్లకు గాయాల య్యాయి. పొలం పనులు చేస్తున్న స్థానికులు వరుసగా పరుగెత్తుకొని వచ్చి కారులో నుండి వారిని బయటకు తీసి సహాయం చేశారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చి గాయపడిన వారిని చీరాల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కారంచేడు ఎస్సై ఖాదర్ భాష సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిక్షించి పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు మనోహర్ రాజు వివాహితుడు కాగా, హైదరాబాద్‌లో టీవీ9 ఛానెల్‌లో వీడియో ఎడిటర్‌గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పరామర్శకు బయలుదేరిన కుటుంబంపై మృత్యువు మరోసారి విరుచుకుపడడంతో బంధువులు, సహోద్యోగులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.



## క్యాటిల్ షెడ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: పల్లె పండుగ 2.0లో భాగంగా వెలిగండ్ల మండలంలో కోటి ఇరవై లక్షలతో మంజూరు అయిన 60 పశువుల షెడ్ల నిర్మాణం నాగిరెడ్డి పల్లిలో శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి లాంఛనంగా ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు రైతులకు ఏంతో ఉపయోగం అని తెలిపారు. ఒక్కో షెడ్ రెండు లక్షల రూపాయలు కాగా పది శాతం సబ్సిడీతో కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తుంది అని తెలిపారు. మంజూరు అయిన రైతులు డిసెంబర్ 15 లోపు పూర్తి చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసెఫ్, ఎపిడి నిర్మల, ఎపిఓ శ్రీనివాసనాయక్, మండల తెలుగుదేశం నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడాపోటీల్లో కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: తిరుపతి శ్రీవెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో శుక్రవారం నుండి సోమవారం వరకు జరగనున్న వ్యవసాయ అంతర కళాశాలల క్రీడలు, సాంస్కృతిక, లిటరరిమీట్ ఫేజ్2 కింద జరగనున్న క్రీడాపోటీల్లో పాల్గొనేందుకు గురువారం పలువురు విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో మంచిప్రతిభ కనబరచి వీలైనన్ని బహుమతులు గెలుపొంది కళాశాలకు యాజమాన్యానికి అధ్యాపక సిబ్బందికి మంచిపేరు తీసుకురావాలని తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రైతును రాజును చేసేందుకే కార్యాచరణ అమలు

నగరం, మేజర్‌న్యూస్: రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు ప్రభుత్వం ఐదు రకాల కార్యాచరణ అమలు చేస్తోందని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని చినమట్లపూడి రైతు సేవ కేంద్రం వద్ద అన్నదాతల సమస్యల పరిష్కారానికి రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా వర్క్‌షాపు నిర్వహించారు. ఆర్‌డిఓ రామలక్ష్మి మాట్లాడుతూ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, పాడి రైతులకు అండలాంటి కార్యాచరణ ద్వారా స్వర్ణాంధ్ర-2047కి అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, మండల తహశీల్దారు జి. నాంచారయ్య, ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, పశు సంవర్ధకశాఖ ఎడి నాంచా౦య్య, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, జనసేన పార్టీ రేపల్లె నియోజక వర్గ పిఓసి మత్తి భాస్కర రావు, అబ్దుల్ మునాఫ్, మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రంథలయ వార్షిక తనిఖీ నిర్వహణ

చిన్నగంజాం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన చిన్నగంజాం శాఖా గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శివారెడ్డి వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె 2024- 25 సంవత్సర వార్షిక రికార్డులను తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయ రికార్డులు, పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు మోహన్ లక్ష్మీ నరసింహా చార్యులు,గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## కోలాహలంగా మంత్రి స్వామి జన్మదినోత్సవం

**కోలహలం నడుమ పుట్టినరోజు వేడుకలు**
**కేక్ కట్ చేసిన మంత్రి డాక్టర్ స్వామి**
**క్యాంపు కార్యాలయం వద్ద పండుగ వాతావరణం**





టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.




## గ్రామాల అభివృద్ధి, ప్రజాసంక్షేమం లక్ష్యం

**గోకులం షెడ్లు భూమి పూజలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి**




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద మంజూరైన గోకులం షెడ్లు నిర్మాణంలో భాగంగా మండలకేంద్రమైన సిఎస్ పురం వి.ఆర్.నగర్ ప్రాంతంలో నిర్మించనున్న గోకులంషెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముందుగా మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రాల మధ్య గోకులం షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నట్లు అందులో భాగంగా పశుపోషకుల సంక్షేమానికి జాతీయ ఉపాధిహామీ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు సుమారు 6.28 కోట్ల రూపాయల నిధులతో 314 గోకులంషెడ్లు మంజూరు చేయించినట్లు గుత్తేదారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నట్లు తెలిపారు. సుమారు 3 కోట్లతో పట్టణంలో సిమెంట్ రహదారులు నిర్మించినట్లు అంతేకాకుండా తాగునీటి వసతులు శానిటేషన్ నిర్వహించి గ్రామాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య,నాయకులు యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఇంద్ల వెంకటసత్యం, పాములపాటి నరసయ్య, గ్రంధి హేమసుందరం, బత్తుల వెంకటాద్రి, కె.వెంకటకొండయ్య, తోట చిన్నా, జి.వెంకటరామరాజు, దొర తిరపతయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, సారె వెంకటసుబ్బయ్య, రుసుంషాన్, పలువురు నాయకులు అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## రైతు ఆదుకునేలా పథకాలు అమలు: ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోటగుండ్ల పంచాయతీలోని నరవగోపాలపురం గ్రామంలో గోకుల్ షెడ్ భూమి పూజ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం భూమి పూజ నిర్వహించారు. గోకుల్ షెడ్ వంటి పశుపోషణా కేంద్రాలు రైతుల మరింత సాయం చేస్తాయి, పశు సంరక్షణకు తోడ్పడతాయి అన్నారు. రైతుల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ గోకుల్ షెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం నరవ గోపాలపురం గ్రామంలోని రైతులతో పలు సమస్యల గురించి తెలుసుకున్నారు. గ్రామంలోని సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు తమ వంతు సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, ప్రధాన కార్యదర్శి మురారి నరసయ్య, సింగల్ విండో ప్రెసిడెంట్ కుందరు నారాయణరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ దేవి రెడ్డి రాజారాం రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, చీకటి వెంకటసుబ్బయ్య కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, తాతపూడి బుజ్జి, సానికొమ్మ వెంకటేశ్వర రెడ్డి, శ్యామల పుల్లారెడ్డి, షేక్ జిలాని, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, రాబర్ట్ శ్రీను, గట్ల కృష్ణారెడ్డి, కుందూరు శ్రీనివాసులు రెడ్డి, శ్యామల జయరాం రెడ్డి, కనకరాజు ప్రతాప్ దేవి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కోటిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తిరుపతిరెడ్డి, కొండారెడ్డి శ్యామల వెంకటేశ్వర్లు, దొంత కృష్ణ, కంచర్ల తిరుపతయ్య, గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా దత్త జయంతి వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: దత్త జయంతి సందర్భంగా చల్లారెడ్డిపాలెం పంచాయతి పరిధిలోని దత్తక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. సుమారు 11 ఎకరాల విస్తీర్ణంలో నెలకొన్న ఈ పవిత్రక్షేత్రంలో దత్తాత్రేయ స్వామి దర్శనం కోసం రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రజత ఆభరణాలతో అలంకరించిన స్వామివారి విగ్రహం భక్తులను ఆకట్టుకుంది. పచ్చని ప్రకృతి నడుమ ఉన్న ఈ క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని పంచుతోంది. దేవాలయ ప్రాంగణంలో పంచదత్తులు, ఆంజనేయ స్వామి, రాధాకృష్ణ, శ్రీరాములు, అష్టలక్ష్మి సమేత షోడశదత్తులు తదితర దేవతామూర్తులను దర్శించుకునేందుకు కూడా భక్తులు తరలివచ్చారు. కోరికలు తీర్చబడతాయనే విశ్వాసంతో భక్తులు ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు, పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీరాల టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దత్త జయంతి మహెూత్సవాలను పురస్కరించుకుని పది వేల మందికి నిత్య అన్నదానం అందిస్తున్నామని ఆలయ కన్వీనర్ ప్రమీలాదేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు



కీర్తిపూర్ణ, టిడిపి సీనియర్ నాయకులు గొల్లప్రోలు కృష్ణ, ఆలయ కార్యదర్శి నున్నా శివప్రసాద్, కోశాధికారి మురళీ కృష్ణ, గోపాలరావు, కూటమి నాయకుడు సోమేశ్వరరావు పాల్గొన్నారు.



## సురక్షిత తాగునీరు సరఫరాకు చర్యలు: కమిషనర్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని త్రాగునీటి వనరులు, రక్షిత నీటి పథకాలలో నీటి నాణ్యత పరిశీలించి వాటి బాగుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలనుసారం జలరక్ష మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలక సంఘం పరిధిలోని పాతకూచిపూడిపల్లి, మాచవరంలలోని నీటి ట్యాంక్ లను శుభ్ర పరిచారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గల నీటి సరఫరా ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను డిసెంబర్ నెల సేఫ్ వాటర్ మంత్ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. శుద్ధి చేయని భూగర్భజలాన్ని తాగడానికి లేదా వంట కార్యకలాపాలకు వినియోగించ వద్దని తెలిపారు. అవసరమైతే స్నానము మరియు ఇతర గృహ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మార్గదర్శకత్వంలో ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసి త్రాగు నీరు అందిచేలా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కనిగిరి ఆర్.డబ్ల్యు.ఎస్ కార్యాలయంలోని సిపి.డబ్ల్యు, ఎస్ స్కీం, బోర్ వెల్స్ ప్రాంతాలను సందర్శించి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగానికి అవసరమైన మరమ్మతులు, ట్యాంకుల శుభ్రపరిచే పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు మాధవరావు, కోటేశ్వరరావు, సచివాలయ ఎమినిటి సెక్రెటరీలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నిర్ణయంతోనే పట్టణ మాస్టర్ ప్లాన్ చేపట్టాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేకతతో కాకుండా, ప్రజా నిర్ణయంతోనే పక్కన నూతన మాస్టర్ ప్లాన్ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. నూతన మాస్టర్ ప్లాన్ విధానంపై మరో నెలరోజుల పాటు గడువు పెంచడంతోపాటు ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించాలని పురపాలక సంఘ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతి పత్రంను తన వ్యక్తుల ద్వారా గురువారం అందజేయించారు. పట్టణభివృద్ధి ప్రణాళిక విభాగం ద్వారా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్, నూతన రోడ్ల ఏర్పాటు, రహదారుల విస్తరణ జోన్ల విధానంపై ఆశాస్త్రీయంగా, లోపా భూయిష్టంగా ప్రణాళిక సిద్ధం చేయడం సరైన విధానం కాదని, భవిష్యత్తులో బాపట్ల ప్రాంత ప్రజలకు నిర్మాణ అనుమతులు పై అసౌకర్యం కలగకుండా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నం సతీష్ అధికారులకు వివరించారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నూతన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పరిశీలించిన తర్వాత బాపట్ల ప్రాంతంలో చిన్న,మధ్య తరగతికి చెందిన 2,3 లేదా నాలుగు సెంట్లు ఎన్నో తరాలుగా నివాసం ఉంటూ జీవనం సాగించు వారికి, నూతనంగా నిర్మాణాలు చేపట్టుటకు అనుమతులు లభించే విధంగా లేదన్నారు. ప్రస్తుతం ప్రకటించిన డ్రాఫ్ట్ ఆమోదం పొందితే ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, ప్రజలకు మరింత అవగాహన కల్పించి ప్రజల నిర్ణయం మేరకే నూతన డ్రాఫ్ట్ తయారు చేయాలన్నారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ అభ్యంతర సేకరణ గడువు మరో 30 రోజులు పొడిగించి అన్ని వార్డులలో గ్రామ,వార్డు సచివాలయాలలో అవగాహన కల్పించే విధంగా మున్సిపల్ కమిషనర్,పట్టణ ప్రణాళిక అధికారి వారి నేతృత్వంలో గ్రామ సభలు నిర్వహించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ రఘునాథరెడ్డి ఉన్నతాధికారులతో చర్చించి గడువు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## అంబేద్కర్ వర్ధంతి గోడపత్రిక ఆవిష్కరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6 రేపల్లెలో ర్యాలీ,బౌద్ధ పూజా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గురువారం రేపల్లె అంబేద్కర్ భవన్ లో ప్రజాస్వామ్యవాదులు,అంబేద్కర్, దళిత,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల ప్రతినిధులు గోడ పత్రికను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ వర్ధంతి కమిటీ నిర్వాహకులు దారం. సాంబశి వరావు, దోవా.రమేష్ రాంజీ, సిహెచ్.మణిలాల్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రేపల్లె పట్టణంలో మొట్టమొదటిసారి పూజ్య ధమ్మ దజ బంతేజి చే అంబేద్కర్ ధమ్మ నివాళి పుణ్యాను మోధన (బౌద్ధ పూజ) కార్యక్రమం జరపాలని అంబేద్కర్ వర్ధంతి కమిటీగా రాజకీయాలకి అతీతంగా నిర్ణయించడం జరిగింది.దీనిలో శనివారం, సా4.00గం. లకు,బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ భవన్ నుండి ర్యాలీ,అనంతరం సాయంత్రం 5.00గంలకు, రేపల్లె తాలూకా ఎదురు అంబేద్కర్ విగ్రహం ముందు బౌద్ధ పూజ కార్యక్రమం జరుగును. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా అంబే ద్కర్ వాదులు డాక్టర్ వీర్రాజు (ప్రొఫెసర్), డాక్టర్ రఘు మల్లేపల్లి (అగ్రికల్చర్ శాస్త్రవేత్త) హాజరుకానున్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కరణలో వివిధ ప్రజా సంఘాలు, అంబేద్కర్, యువజన, దళిత, సామాజిక ఎస్సీ,ఎస్టీ బీసీ సంఘాల ప్రతినిధులు ఏ.బిక్షాలు, పి.హనోక్, ఆర్.కోదం దరాం, కిషోర్,కే. రాజీవ్,ఎన్. సురేష్,కే. విజయ భాస్కర్, బేతపూడి భాస్కర్, మొహిద్దిన్, నాగదేవత,జే.బుజ్జి,కే.సుధీర్, ఎన్ కిషోర్ కుమార్, ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఆర్‌ఎంటీల డిమాండ్లను పరిష్కరించాలి

బేస్తవారపేట, మేజర్‌న్యూస్: తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని సీఆర్‌ఎంటీలు గురువారం ఎంఈవో -2 సీవీ రమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఆర్ఎంటీ లకు డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని, ట్రావెలింగ్ అలవెన్స్‌ను పునరుద్ధరించాలని, ఎంటీఎస్ పే స్కేల్ అమలు చేయాలని, స్కూల్ కాంప్లెక్స్‌ల్లో రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన పోస్టులకు సంబంధించి ఎ, బి విధానాన్ని విరమించాలని, 2016లో పీఏబీ ఆమోదించిన వేతనాలను చెల్లిస్తున్నందున పెరిగిన ధరలకు అనుగుణంగా, సీఆర్‌ఎంటీల అర్హత ఆధారంగా వేతనాలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. సీఆర్‌ఎంటీలు పి. ప్రకాశరావు, డి.మహబూబ్ బీ, ఎం.సుజాత, ఎ.సునీత పాల్గొన్నారు.

## బార్, వైన్స్ దుకాణాలు మూసివేసిన యజమానులు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఎక్సైజ్ అధికారుల ప్రవర్తనతో బార్ మరియు వైన్స్ దుకాణాలు మూసివేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. ఆ మేరకు బుధవారం మధ్యాహ్నం అధికారులకు వినతిపత్రం అందజేశారు. యజమానులు అందించిన సమాచారం మేరకు ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఎన్ఫోర్స్మెంట్ అధికారి నరహరి వైన్స్, బార్ దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారి తమ పట్ల అవమానకరంగా మాట్లాడాడని యజమానులు ఆరోపించారు. ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకోవడం వంటివి జరిగితే కేసులు నమోదు చేస్తామని, భారీగా పెనాల్టీలు విధిస్తామని తమను బెదిరించినట్లు యజమానులు చెప్పారు. ఆ అధికారి ప్రవర్తనతో మనస్థాపానికి గురై దుకాణాలు మూసివేస్తున్నామని వారు తెలిపారు. ఈ విషయమై కమిషనర్ ను కలవనున్నట్లు యజమానులు కోనేటి శేఖర్ బాబు, ఆదినారాయణ, తెలిపారు.

## దేశ ద్రోహి సిపిఐ నేత నారాయణను అరెస్ట్ చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశద్రోహి సిపిఐ నేత నారాయణన అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు కు బహిరంగ లేఖ వ్రాశారు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన స్వార్థం కోసం,రాజకీయ ప్రయోజనాల కోసం సిపిఐ పార్టీ ని 100 సార్లు దొంగల కు, అవినీతి పరులు కు తాకట్టు పెట్టడం జరిగిందన్నారు.దేశ ద్రోహి నారాయణ దేశం,రాష్ట్రం విచ్చిన్నం చేయడానికి అనేక మంది ఆర్థిక ఉగ్రవాదుల తొ చేతులు కలిపి కుట్రలు చేస్తున్నారని, కావున నారాయణ ను వెంటనే అరెస్ట్ చేయాలని వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం అంటే వైయస్సార్ బినామీ వ్యక్తులుతొ రహస్య ఒప్పందం లో భాగమే నని శ్రీనివాసరావు పేర్కొన్నారు.చికెన్ ముక్కలు కోసం నారాయణ ఎలాంటి నీచమైన పనులు చేయటం నారాయణకు సిగ్గుచేటని వేల్పూరి అన్నారు.

## వైభవంగా ఘంటసాల జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: జాన పద కళాపీఠం ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటశ్వరావు 103 వ జయంతి వేడుకలు బుధవారం అద్దంకి పట్టణంలో ఘనంగా జరిగాయి. మునిసిపల్ ఆఫీస్ వద్ద గల ఘంటసాల విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సంగీత సామ్రాజ్యానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ ఉబ్బా దేవపాలన, కార్యదర్శి విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పద్య రచయిత చెన్నుపాటి రామాంజనేయులు, దాసభారతి అధ్యక్షులు చెన్నుపల్లి నాగే శ్వరావు, రోటరీ పూర్వ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'సిఆర్ఎంటీ' ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలో సి.ఆర్.ఎంటిలుగా పని చేస్తున్న వారి సమస్యల పరిష్కరించాలంటూ తహసిల్దార్ శ్రీ చరణ్ ఎంఈఓ 2 కెవి శ్రీనివాసరావుకు వింత పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సి ఆర్ ఎం టీచర్ గా పని చేస్తున్న రమేష్ మాట్లాడుతూ తమ ప్రధాన సమ స్యలైన ఉద్యోగ భద్రత మరియు 2016. పి ఏ బి ననుసరించి 2019,మార్చి నెల నుండి ఈరోజు వరకు కూడా వేతనపెంపుదల లేకపోవడంతో ఆర్థి కంగా ఇబ్బంది పడుతుందామన్నారు. పనిబారం పెరిగినప్పటకీ అందుకు తగ్గ "సమానపనికి సమాన వేతనం" వేతనం అందక చాలీ చాలని జీతాలు తో ఆయా కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న తరుణంలో మమ్మల్ని ఆదుకోవాలని మరియు మా సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెల్లి తగు న్యాయం చేకూర్చాలని 'ఆత్మగౌరవ దీక్ష'లో భాగంగా ఈ కార్యక్ర మాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న సిఆర్ ఎంటి అయిన యం.రమేష్, శంకర్రావు, రామకృష్ణ, గురవయ్యలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉల్లిపాలెం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి ధూళిపూడి ఫీడర్ మర మ్మతులు కారణంగా రేపు అనగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఏర్పడుతుందని స్థానిక ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ధూళిపూడి, పమిడిమర్రు, కొలగాని వారిపాలెం, అద్దంకివారిపాలెం, బెల్లంవారిపాలెం, ఏలేటిపాలెం, చిరకాల వారిపాలెం, పెద్దవరం, జిల్లేపల్లి, తోటపల్లి, చల్లమ్మ-అగ్రహారం గ్రామాల తోపాటు శివారు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన అన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన వికాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని నక్షత్ర నగర్ లో భట్టిప్రోలు డ్రైనేజ్ కాలవలో ప్రమాదవశాత్తో పడి మృతి చెందిన విద్యార్థి వల్లభనేని చైతన్య మృతి బాధాకరమని మండల విద్యాశాఖ అధికారి జి .శేషు గోపాలం అన్నారు. మృతుడి కుటుంబానికి నిజాంపట్నం వికాస్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తన వంతు సహాయం చేయాలని ద్రుడకల్పంతో వికాస్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, యాజమాన్యం కలిసి స్వచ్ఛందంగా ముందు కొచ్చి విరాళాలు ఇచ్చిన రూ 17 వేల రూపాయలను గురువారం మండల విద్యాశాఖ అధికారి జి. శేషుగోపాలానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఎంతటి సహృదయంతో విరాళం అందించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని ఎంఈఓ అభినందించారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి



చిన్నగంజాం, మేజర్ న్యూస్: మసీదుపేట స్మశానం సమీపంలోని పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై రమేష్ సిబ్బందితో కలిసి దాడి చేసి షేక్ మహమ్మద్ అలీ, షేక్ అల్లా బక్షు, అంగ బాబురావు, షేక్ మౌలాలి, నల్లబోతుల బ్రహ్మయ్యలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 3,200 నగదు స్వాధీనం చేశారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సాయిబాబా మందిరంలో దత్త జయంతి వేడుకలు

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: స్థానిక వీర రాఘవ పేటలో గల సాయిబాబా మందిరం వద్ద దత్త జయంతిని ఆలయ ప్రధాన అర్చకులు మల్లెల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి,ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ అత్రి మహాముని, మహా పతివ్రత అనసూయల సంతానమే దత్తాత్రేయుడు అని దత్తాత్రేయుడంటే బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుల అంశలతో జన్మించిన అవతారమూర్తి అని ఆయన భక్తులకు వివరించా. అని దత్తాత్రేయని శుభాశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రసాదం వితరణ చేశారు. భక్తులు స్వామి వారిని పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి దివి రాంబాబు, సభ్యులు సంపత్ బాబు, నాగులు పున్నారావు, కాటూరి శ్రీహరి, వాకా సాయికృష్ణ, వాక శ్రీనివాసరావు, కాటూరి కృష్ణయ్య, నాగుల శ్రీనివాస్, లచ్చి వెంకటేష్, నాగుల గోపి, వాకా మధు, కారంకి నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పండిట్ కృష్ణమాచార్యులు ఇకలేరు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎట్రవారి పాలెం గ్రామానికి చెందిన విశ్రాంత తెలుగు పండెంట్ బృందావనం కృష్ణమాచార్యులు( 83 ) గురువారం స్వర్గస్తులైనారు. కృష్ణమాచార్యులు యాజలి హైస్కూల్ లో 30 సంవత్సరాలు పాటు తెలుగు పండెంట్ గా పని చేసారు. అప్పుడే పాఠశాల పచ్చదనంతో ఉండాలనే ఉద్దేశ్యంతో పాఠశాల ఆవరణలో మర్రి మొక్క నాటి వాటి ఏరులను భూమిలోకి వెళ్లి పెద్ద వృక్షం గా ఎదిగి నీడనిచ్చే విధంగా కృషి చేసారు. జిల్లా ,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ లు పొంది ఎందరి చేతనో ప్రశంసలు అందుకున్నారు. తెలుగు సాహిత్య రంగంలో విష్ణు సహస్రనామ గీతాలను తెలుగు పద్య కావ్య గ్రంథమును వ్రాసారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వేదిక్ యూనివర్సిటీ లో మొదటి ప్రొపెసర్ వా పనిచేశారు. వైఖానస ఆగమ యజ్ఞాక పర్యవేక్షణలో అనేక దేవాలయాలకు ప్రతిష్టలు చేశారు. లౌకిక విద్యలో కాకుండా వేద విద్యలో అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారు.

# గ్రామ పంచాయతీలు బలోపేతం



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీలలో పాలనను బలోపేతం చేసేందుకు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిడివో కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, రేపల్లె, వేమూరు నియోజకవర్గం లోని, భట్టిప్రోలు కొల్లూరు, వేమూరు, చుండూరు, అమృతలూరు మండలాలకి కలిపి రేపల్లెలో డిడివో కార్యాలయం పరిధిలో పంచాయతీరాజ్ శాఖలు ఉంటాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందించాలనే లక్ష్యంతో డివిజన్ కేంద్రాలలో డిడివో కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డివిజన్ స్థాయిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే శాఖలన్నింటినీ ఒకే పరిపాలన నియంత్రణలోకి ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు. డీడీవో కార్యాలయాల సముదాయంలోకి డీఎల్పీవో, డ్వామా ఏపీడీ, ఇతర సేవలను తీసుకు వచ్చినట్లు తెలిపారు. డీడీవో పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి విభాగాలపై బాధ్యతలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. ప్రజలకు అవసరమైన పౌర సేవలు పింఛన్లు, హౌసింగ్, సబ్సిడీలు, ఉపాధి హామీ పథకం వేతనాలు, చెల్లింపులు మండలాలకు సంబంధించి ప్రజా సమస్యల పరిష్కారం డిడివో కార్యాలయం పరిధిలో నిర్వహిస్తారని వివరించారు. గ్రామాలాలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ భవనాలు, తాగునీటి సౌకర్యం తదితర పౌర సేవలకు సింగిల్–విండో సౌకర్యం డిడివో కార్యాలయం ద్వారా అందుబాటులో ఉంటాయన్నారు. సర్టిఫికెట్లు, పథకాల వివరాలు, ఫిర్యాదులు, భూ సంబంధిత సర్వేల సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి, డిడివో పద్మ, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సిహెచ్ రవిబాబు, శ్రీనివాసరావు,వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల కుటుంబాలకు బాసటగా తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో రూపొందించిన మాస్టర్ ప్లాన్ వలన సైనికుల, మాజీ సైనికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని బాధితుల ద్వారా తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వెంటనే ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణాశల దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకా కుండా స్వయంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ తో కలిసి నరాలశెట్టిపాలెం కోర్టు ప్రాంతం నుండి పెయింటర్స్ కాలనీ మధ్యలో మాస్టర్ ప్లాన్ వలన బాధితులైన సైనికుల గృహాలను పరిశీలించి బాధ్యత కుటుంబ సభ్యులతో చర్చించారు త్వరలో ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని న్యాయం జరిగే వరకూ పోరాడుదాం అని జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణశీల తెలిపినట్లు తాండ్ర సాంబశివ రావు తెలిపారు. తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఈ విషయమై బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి తో సమావేశం గురువారం నిర్వహించారు. మున్సిపల్ ప్లాంట్ ప్రకారం ఇల్లు నిర్మించుకున్నప్పటికీ ఇప్పుడు మాస్టర్ ప్లాన్ పేరుతో కూలగొడతాము అనటం సమంజసం కాదని మాస్టర్ ప్లాన్ ముందు నుండే ఉంటే మరి ప్రజలకు మున్సిపల్ అధికారులు అధికారికంగా మోసపూరిత ప్లాన్లు ఏ విధంగా ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట ఆదిశేషారెడ్డి జనరల్ సెక్రెటరీ షేక్ మొహిద్దిన్ రాష్ట్ర కమిటీ సలహాదారుల సుంకర శేషగిరిరావు మాజీ సైనికులు రుక్మధరావు బాధ్యత మాజీ సైనికులు పాల్గొన్నారు.

## చిత్రాల నవ్య ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించే జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వైయస్సార్ పార్టీ ఎనిమిదోవ వార్డు ఇంచార్జీ చిత్రాల నవ్య అన్నారు. గురువారం పట్టణం లోని ఎనిమిదో వార్డులో రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి వర్యులు డాక్టర్ ఈవూరు గణేష్ నాయకత్వములో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఒబేదు సతీమణి 8వ వార్డు ఇంచార్జ్ నవ్య చిత్రాల కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవ్య మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలలను నిర్మించ డానికి అనుమతులు తెచ్చారని వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పటం పేద ప్రజలను వైద్యం దూరం చేయడమే అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఓబేదు,రాష్ట్ర బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు చదలవాడ శ్రీనివాసరావు,రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు,రాష్ట్ర ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి పద్మ,రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి నీలం వీరేంద్ర,బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనరిటీ సెల్ అధ్యక్షులు సముద్రాల ప్రభుకిరణ్,జిల్లా ఎస్సీ విభాగం కార్యదర్శి నీల నాంచారయ్య,రేపల్లె నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు వీసం నాగలక్ష్మి,2వ వార్డు కౌన్సిలర్ ఆనంద్, పట్టణ 21,26,27 వార్డు ఇంచార్జ్ లు ఖాదర్,ఖుద్దూస్,గౌస్,లాకత్ బాషా, సతీష్,కమల్ రాజ్‌పాల్, రాజేష్,చింటూ, మున్నా,పృధ్వి,కిరణ్,సాయి,అలీ,డానీ,వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న దుర్గాభవాని మాత 37వ నవరోత్సవాలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లపట్టణంలోని ఎస్ఎన్‌పి అగ్రహారం విన్నకోట వారి వీధిలో వేడుకగా ప్రతిష్ఠాత్మకంగా వేంచేసి ఉన్న లిశ్రీ ప్రసన్న దుర్గ భవాని మాత ఆలయంలో 37వ నవరోత్సవాలులి అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించి పూజలు, ప్రత్యేక సేవల్లో పాల్గొంటున్నారు. అమ్మవారిని విశేష అలంకరణలో భక్తులు దర్శించుకోవడంతో అక్కడ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులకు ఎటువం టి అసౌకర్యం కలగకుండా చూసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



## కోడి తల, కాళ్లు ఇవ్వలేదని యువకుడిపై దాడి

బాపట్ల, మేజర్‌న్యూస్: కోడి తల, కాళ్లు ఇవ్వలేదని చికెన్ షాప్ లో పనిచేసే యువకుడిపై దాడి చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సూర్యలంక రహదారిలో ఇమ్మటిశెట్టివారిపాలెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద ఉన్న చికెన్ షాప్ లో పనిచేసే యువకుడిని మరుప్రోలు వారి పాలెం గ్రామానికి చెందిన దాసు అనే వ్యక్తి అతనితోపాటు కొంతమంది చితకబాది చికెన్ కొట్టే కత్తితో మందుబాబులు వీరంగం చేసినారని స్థానిక ప్రజలు వాపోయారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా భయపడటం జరిగినది అని స్థానిక ప్రజలు తెలిపారు . ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ కాగా విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు సంఘటన స్థలానికి చేరుకొని దాడి చేసిన వారిని అరెస్టు చేసే పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద దాడి చేసిన వారి కుటుంబ సభ్యులు మా వారిని అన్యాయంగా అరెస్టు చేశారు అంటూ పోలీస్ స్టేషన్ ఎదుట బయట కూర్చుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇలాంటి సంఘటనలు ఉదయాన్నే జరగడానికి కారణం మద్యం 24 గంటలు అందుబాటులో ఉండటమే కారణమని ప్రజలు వాపోతున్నారు.



## గోనా వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డిచింతల గ్రామంలో గోన సౌలు కుమారుడు ప్రభు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ గాయం, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, తిరుపతిరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ దేవి రెడ్డి రాజారాం రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, బలసాని కోటయ్య, కందుల వెంకటసుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపత రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి, తాతపూడి బుజ్జి, దొడ్డిచింతల సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కోటపాటి రమేష్ రెడ్డి, గాద జయరాం రెడ్డి, మొనపాటి నారాయణ, గుమ్మ నాగురు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి పాలసీదారులకు మెరుగైన సేవలందించాలి

పొదిలి, మేజర్ న్యూస్: ఎల్ఐసి సేవలను పాలసీదారులకు అందించడంలో ఏజెంట్లు ముందుండాలని నెల్లూరు డివిజనల్ సేల్స్ మేనేజర్ వేణుమాధవ్ అన్నారు. గురువారం స్థానిక శాటిలైట్ కార్యాలయంలో ఏజెంట్ల నాలెడ్జ్ డెవలప్మెంట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన వృత్తి నైపుణ్యానికి, పాలసీల పట్ల (ప్రోడక్ట్)అవగాహన పెంచుకొని ,పాలసీదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించే విధంగా ఉండాలన్నారు. తద్వారా మరిన్ని పాలసీలు అమ్మకం చేయడం ద్వారా ఏజెంట్లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. నెల్లూరు ఎల్ఐసి డివిజన్ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 6వ తేదీ పురస్కరించుకుని ఈనెల 8వ తేదీన సింహపురి



మహా సంకల్పం క్యాంపెయిన్ జయప్రదం చేయాలని, ప్రతి ఏజెంటు అందులో పాల్గొనాలన్నారు. బ్రాంచ్ మేనేజర్ ఇ.గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అభివృద్ధి అధికారులు పి సుబ్రహ్మణ్యం, పి చిరంజీవి, కందుల రవి, ఎం వీరయ్య, ఏ ఓ పి సుబ్బారావు, ఎల్ఐసి ఏఓఐ సౌత్ సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు నర్రా వెంకటేశ్వర రెడ్డి, మార్కాపురం బ్రాంచ్ లియోఫీ అధ్యక్షులు పి బాల నర్సయ్య, ఏజెంట్లు కె.ఎస్.ఎన్.చౌదరి, కె.ఆదినారాయణ, కొండా తిరుపతిరెడ్డి, ఎం శివ సుబ్రహ్మణ్యం, నల్లపు తిరుపతిరెడ్డి, చే రెడ్డి సుబ్బారావు, మోరా శ్రీరాములు రెడ్డి, ఎం వి గిరి శేఖర్, కాటూరి శేషగిరి, జాజుల శ్రీను, కిలారి రామకృష్ణ, జేవీ రమణయ్య, ఎం పుల్లయ్య, బి. మాలకొండయ్య, వీరెళ్ల సుబ్బారావు, కనకం వెంకట్రావు, బాజీ, నాగార్జున, మహిళా ఏజెంట్లు కెజియా, లావణ్య, ఝాన్సీ పాల్గొన్నారు.



## అంబేద్కర్ వర్ధంతి వ్యాసరచన పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్న్యూస్: ప్రతిఒక్కరు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంతో కష్టపడి రాజ్యాంగంను రచించిన మేధావి అంబేద్కర్ అని ఒంగోలు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి యన్.చంద్రమౌళేశ్వరరావు అన్నారు. గురువారం ఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈనెల 6 వతేది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలకు సంబంధించిన బ్రోచర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శివాజి, ఏపీ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి,బొడ్డు శ్రీనివాసరావు, పత్రా జోసెఫ్ పాల్గొన్నారు.


## ఘనంగా పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి



ఒంగోలు, మేజర్న్యూస్: తెలుగు సినీ సంగీత రంగానికి తొలి తరం గాయకుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు అని వక్తలు పేర్కొన్నారు. వారు పాడిన సుప్రభాత గీతాలతోనే రోజు ప్రారంభమవుతుందని, వారు పాడిన వళింపు సేవ పాటల తోటే రోజు ముగుస్తుందని గుర్తుచేసు కొన్నారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు, ప్రతి సాంప్రదాయాని తగ్గట్టుగా పాటలు మరియు భక్తి గీతాలను ఆలపించి తెలుగు సినీ రంగాన తన పేరును స్వర్ణ మయం చేసుకొన్నారని శ్లాఘించారు. భగవద్గీత శ్లోకాలను తాత్పర్య సహితంగా వారు ఆలపించిన విధానం ఇప్పటికి ప్రతి చోట వింటూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు నక్క సుకుమార్, అధ్యక్షులు ఎస్కే బాబు, కార్యదర్శి ఏ మనోహర్, కోశాధికారి డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ, యు లక్ష్మీ తులసి, టి.శ్రీదేవి, మా మూర్తి, అనంతలక్ష్మి, సిహెచ్ శేషారత్నం, నిర్మలమ్మ, లక్ష్మీ ప్రసన్న, వెంకటలక్ష్మి, యు.కోటేశ్వరరావు, గోపాల్ రావు, పాండు శ్రీనివాసరావు, కనకారావు మొదలగు కళాకారులు పాల్గొని అమరగాయకునికి నమోవాక్కములు తెలిపారు.

## దేవస్థాన భూముల పరిశీలన

చీమకుర్తి, మేజర్న్యూస్: ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు చీమకుర్తి మండలం గోనుగుంట గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థాన భూములు అలాగే చీమకుర్తి గ్రామం నందు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం భూములు మరియు చంద్రపాడు గ్రామం నందు శ్రీ రుద్రేశ్వర స్వామి వారి దేవస్థాన భూములు కలవని సదరు భూములను దేవస్థానం వారి పేరున నమోదు చేయాలని జిల్లాకలెక్టర్ వారికి అర్జీ దాఖలు పరిచిన నేపథ్యంలో ఈరోజు ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి మరియు విలేజ్ సర్వేయర్లతో కలిసి గోనుగుంట గ్రామంలోని సర్వే నంబర్ 44, 739 అదేవిధంగా చీమకుర్తి గ్రామంలోని 235, 237 సర్వే నంబర్లు చంద్రపాడు గ్రామంలోని సర్వే నంబర్ 274 ను ఈరోజు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఎగ్జిక్యూటివ్ ఎండోమెంట్ ఆఫీసర్లు రజని కుమారి, లక్ష్మీప్రసన్న, మండల సర్వేయర్ మోజెస్, చక్రవర్తి పాల్గొన్నారు. సదరు సర్వే నెంబర్ నందు సాగులో ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి వారి వద్ద ఉన్న డాక్యుమెంట్ లను తెప్పించి విచారణ చేయడం జరిగింది. సదరు విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందన్నారు.



## రామాంజనేయులుకు ఉత్తమ ఇన్స్పైర్ అవార్డు




ఒంగోలు, మేజర్న్యూస్: సింహపురి ఎక్స్ప్రెస్ వే లిమిటెడ్ ఏ పోర్ట్ పోలియో కంపెనీ అఫ్ ఇంటీరిసే ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఇన్స్పైర్ అవార్డ్స్ - 2025 గాను ప్రకాశం జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్గా ప్రకాశం జిల్లాలో పిల్లలకు చేసిన సేవలకు గాను రామాంజనేయులకు ఉత్తమ ఇన్స్పైర్ అవార్డు 2025 అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఓబులేసు, ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు, ప్రకాశం నెల్లూరు ఎన్హెచ్ఏ ఇన్చార్జి అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నర్సింగరాజు, సైన్స్ ఫెయిర్కు వచ్చిన వివిధ స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాకారులు పాల్గొన్నారు.

## కొణిజేడు ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో



టంగుటూరు, మేజర్న్యూస్: మండలంలోని కొణి జేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నేడు జరగబోయే మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాట్లు ఉపాధ్యాయ సిబ్బందికి తగిన సూచన చేశారు. విద్యార్థినీ విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే ఎండిఎం ఏర్పాట్లను, వంటగదిని పరిశీలించి భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెగా పేరెంట్స్ సమావేశంలో తల్లిదండ్రులకు విద్యార్థుల విద్యా ప్రగతి గురించి, పాఠశాల ప్రగతి గురించి, ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాల గురించి ఉపాధ్యాయుల వివరించాలని ఉపాధ్యాయ సిబ్బందికి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కామన్ బోర్డు కార్యదర్శి మర్రిబోయిన శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు ఆనందరావు, తన్నీరు బాలాజీ, ప్రధానోపాధ్యాయులు చల్ల బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్



గిద్దలూరు, మేజర్న్యూస్: ఈ నెల 13న గిద్దలూరు కోర్ట్లో జరిగే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఆరు మండలాల పోలీస్ అధికారులకు తెలియజేశారు.

## ఎస్ఎస్సి టాపర్లకు అవార్డులు ప్రదానం

ఒంగోలు, మేజర్న్యూస్ : సింహపురి ఎక్స్ప్రెస్వే లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ అవార్డ్స్-2025, సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో, అనిల్కుమార్ రెడ్డి, ప్రకాశం డీఎస్పీ శ్రీనివాసరావు, పాజెక్ట్ మేనేజర్ జైరాం అమర్బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొత్తం 180మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎన్జో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. గత విద్యాసంవత్సరం ఎస్-ఎస్సిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. హైవేకు ఆనుకుని ఉన్న బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల 11 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతి రూ 10 వేలు, రెండో బహుమతి రూ 5వేలును అందజేశారు. సైన్స్ ఫెయిర్లో పాల్గొన్న విద్యార్థులకు మేమెంటోలు ప్రోత్సాహక బహుమతులు అందజేసి వారి ప్రతిభను అభినందించారు. అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పోటీ భావనను పెంపొందించడం కాకుండా, పాఠశాలలతో ఎస్ఈఎల్ మధ్య అనుబంధాన్ని మరింత బలపరిచింది.

## గిద్దలూరు మండల బూత్ పరిశీలికులుగా మీగడ ఓబులరెడ్డి



పొదిలి, మేజర్న్యూస్ :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర విద్యా, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ మెజార్జీ తక్కువ వచ్చిన బూత్ లకు పార్టీ ముఖ్య నాయకులను నియమించారు.అందులో భాగంగా తెలుగుదేశం పార్టీ పొదిలి మండలం మాజీ మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డిని గిద్దలూరు మండలంలోని 67,85, 89,91,92 బూత్ పరిశీలకులుగా నియమించారు.ఈ సందర్భంగా గురువారం ఆయన గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డీ సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకులు షేక్. మౌలాలి, యూనిట్ కో కన్వీనర్ ముల్లా రబ్బాని పాల్గొన్నారు.

## కనిగిరి సిపిఎం కార్యకర్తలపై అక్రమ కేసులు సరికాదు

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు

ఒంగోలు, మేజరన్యూస్ : సిపిఐ(యం) కార్యకర్తలపై కనిగిరి పోలీస్ స్టేషన్లో నమోదైన అక్రమ కేసును ఖండిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యస్.కె. మాబు పత్రికలకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కనిగిరి పట్టణ పరిధిలోని మాచవరానికి చెందిన ఒక మహిళకు సంబంధించిన సమస్య విషయంలో తగిన న్యాయం చేయాలని పదేపదే పోలీసువారి దృష్టికి తీసుకెళ్ళినా వారు స్పందించలేదని అన్నారు. ఈ స్థితిలో రెండు నెలల తరువాత పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలితో కలిసి పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు నిరసన తెలిపడాన్ని సహించలేని పోలీసులు అక్రమకేసులు బనాయించారని అన్నారు. కనిగిరిలో అనేక సమస్యలపై స్పందించినట్లుగానే బాధిత మహిళ సమస్య విషయంలో కూడా స్పందించుట జరిగింది. పార్టీ కనిగిరి పట్టణ కార్యదర్శి పి.సి.కేశవరావు, ఐద్వా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి కె. లక్ష్మిప్రసన్న, సిఐటియు కార్యకర్త యు. పిచ్చయ్య లు స్థానికంగా అనేక ప్రజాసమస్యలపై నిత్యం ప్రజలతరుపున పోరాడుతున్నారని తెలిపారు. ప్రజాపోరాటాలను ఇటువంటి అక్రమ కేసులు బనాయించి బలహీనం చేయాలనుకోవటం అవివేకమని అన్నారు. ఈ అరెస్టులను ప్రజలు, ప్రజాంతత్రవాదులు ఖండించాలని కోరారు.

## ఘనంగా పూనాటి జన్మదిన వేడుకలు

### విస్తృతంగా సేవా కార్యక్రమాలు

### 400 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ

### బదిర విద్యార్థులకు అన్నదానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి విశాల సహకార సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో పూనాటి వెంకట్రావు సుమారు 400మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేయడంతో పాటు విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత రామనగర్ లోనే రాములవారి గుడిలో ప్రత్యేక పూజలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేకును పూనాటి కట్ చేశారు. వాటిమీద పాలెంలోని స్కూలుకు బీరువా, వంట సామాగ్రి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. మంగలిపాలెంలోని ఆంజనేయ స్వామి గుడిలో పూనాటి వెంకట్రావు దంపతులు పూజలు, విశాల సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేకును, స్థానిక ఎస్ కే ఆర్ బదిరుల పాఠశాలలో బధిర విద్యార్థుల మధ్య పూనాటి పుట్టినరోజు కేకును కట్ చేశారు. సుమారు 300 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం 600 మంది బదిరుల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాదు, టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి సుబ్బారావు, రామినేని యోగయ్య, గొల్లపూడి కోటు, గోగినేని శీను, కౌత్రపు రాఘవరావు, కె.గంగాధర్, సయ్యద్ రఫీ, మోమిన్, మున్నీర్, బాజీ, ఆరుద్ర రామారావు ఏల్చూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి కాంట్రాక్టర్లు సహకరించాలి

### – ఓఎంసీ కమిషనర్ వెంకటేశ్వరరావు విన్నపం



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:ఒంగోలు నగర అభివృద్ధికి కాంట్రాక్టర్లు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ కే వెంకటేశ్వరరావు కోరారు. నగరంలోని కాంట్రాక్టర్లతో గురువారం ఆయన తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కమిషనర్ ను కోరారు. ఈ విషయంపై కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కొన్ని త్వరలోనే ఒంగోలు నగరపాలక సంస్థకు మంజూరు కానున్నాయని తెలిపారు. ఆ నిధుల ద్వారా పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈలోపు ప్రాధాన్యత క్రమంలో కొన్ని బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాంట్రాక్టర్లు స్పందించి వారి వారి పరిధిలో అగ్రిమెంట్ అయిన పనులు పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో కార్పొరేషన్ ఇంజనీర్ యేసయ్య, పలువురు అసిస్టెంట్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ల్యాబ్ పరికరాలు, గ్రంథాలయ పుస్తకాలు పంపిణీ



బేస్తవారపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా మంజూరైన ల్యాబ్ పరికరాల కిట్లు, గ్రంథాలయ పుస్తకాలను ఎంఈవో–2 సీవీ రమణారెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో మొత్తం 7 జడ్పీ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలకు గ్రంథాలయ పుస్తకాలు, 20 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు జాదూయి పిటార ల్యాబ్ పరికాల కిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఎంటీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# డాక్టర్ కొణిజేటి రోశయ్య చిరస్మరణీయులు: దేవకి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాజకీయ దురంధరుడు, రాజకీయ చానిక్యుడు, మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ స్వర్గీయ డాక్టర్ కొణిజేటి రోశయ్య చిరస్మరణీయుడు అని వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు అన్నారు. స్వర్గీయ రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ నందు, కాశీ అన్నపూర్ణ సత్రం ఆఫీస్ నందు, లకిడికపూల్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద దేవకి ముఖ్య అతిథిగా పాల్గొని రోశయ్యకు ఘన నివాళులర్పించారు. రవీంద్ర భారతిలో రోశయ్య కుమారులు శివ సుబ్రహ్మణ్యం, మూర్తి, తెలంగాణకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హనుమంతరావు పాల్గొన్నారు. రోశయ్య చేసిన సేవలను వారు కొనియాడారు. డాక్టర్ రోశయ్య తో ఉన్న అనుబంధాన్ని దేవకి గుర్తు చేసుకున్నారు. రోశయ్య లేని లోటు మరెవరూ తీర్చలేరని ఆయన అన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. రవీంద్రభారతిలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గుత్తా సుఖేందర్ రెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, పొన్నం ప్రభాకర్, బి దయానంద్, మాజీ శాసనసభ్యులు గణేష్ గుప్తా పాల్గొన్నారు. ఆర్యవైశ్య నాయకులు తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు కొండేటి మల్లికార్జున, ఉప్పల శారద, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, గుబ్బ చంద్రశేఖర్, ఆమంచి కృష్ణమోహన్, గజల్ శ్రీనివాస్, కాశి అన్నపూర్ణం సత్రం అధ్యక్షులు పువ్వాడి చంద్రశేఖర్, పొట్టి శ్రీరాములు, రోశయ్య అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకొని మోసం

### మీడియాతో నీలం సమక్షంలో నెల్లూరు మహిళల ఆవేదన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకొని తమను మోసం చేశాడని, ఒంగోలుకు పిలిపించి తమపై దాడి చేసి అడ్డుపడ్డ దళితులను దూషించి, దౌర్జన్యం చేశాడని నెల్లూరుకు చెందిన మహిళలు మంచికలపాటి అనిత, కడప కామేశ్వరీలు అక్రందించారు. గురువారం స్థానిక యం.సి.ఏ భవనంలో జరిగిన దళితనేత నీలం నాగేంద్రరావు సమక్షంలో విలేకర్ల సమావేశంలో పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి బాధితులు మాట్లాడారు. పేర్నమిట్ట సర్వే నెం.148/1లో తమకు హక్కు లేని నీలం నాగేంద్రరావుకు సంబంధించిన య.1-04 సెంట్ల భూమికి తమ వద్ద నుండి తమను ప్రలోభపరచి పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి పవర్ ఆఫ్ అటార్న్ తీసుకున్నాడు. ఆ సందర్భంగా ఒంగోలు రిజిస్టర్ ఆఫీసులో ఈ డాక్యుమెంట్ క్రింద మరో డాక్యుమెంట్ పెట్టి తమ సంతకాలు తీసుకున్నట్లు ఇటీవల తమకు తెలిసిందన్నారు. పేర్నమిట్ట సర్వే నెం.138/3లో య.2-73 సెంట్లలో తమకు హక్కు గల భూమికి పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి 2021వ సంవత్సరములో య. 1-48 సెంట్లు భూమికి తమను మోసం చేసి పవర్ ఆఫ్ ఆటార్నీ తీసుకున్నడన్నారు. తమ ఇద్దరి కుమార్తెలకు చెరో కోటి రూపాయలు చొప్పున డబ్బులు ఇస్తానని చెప్పి తమ పెద్ద కుమార్తె పెళ్ళికి కూడా డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడన్నారు. నీలం నాగేంద్రరావుకు సంబంధించిన సర్వే నెం. 148/1రులో య. 1-04 సెంట్లు తమకు హక్కు లేకపోయిన తాను అధికార పార్టీ నాయకుడ్ని అని తనకు ముఖ్యమంత్రి జగన్ బంధువునని బెదిరించి 2021లో 3 లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చి పవర్ ఆఫ్ అటార్నీ తీసుకున్నాడన్నారు. ఈ భూమి విషయమై నీలం నాగేంద్రరావు భూమి వద్ద ఆందోళన చేసి సూర్యప్రకాష్ రెడ్డిపై కూడా కేసులు పెట్టారన్నారు. పవర్ ఆఫ్ అటార్నీ పేరుతో మోసగిస్తు మోసాన్ని గ్రహించి ఎదురు తిరిగిన మహిళలు మరియు సదరు భూమిని అగ్రిమెంట్ చేయించుకున్న దళితులను దూషించి, దాడులు చేస్తు, రిజిష్టర్ భూములను అక్రమిస్తున్న పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డిపై ల్యాండ్ గ్రాబింగ్, ఛీటింగ్, ఎస్సీ, ఎస్టీ మరియు బి.యన్.యస్. సెక్షన్లపై కేసులు నమోదు చేయాలని జిల్లా యస్.పి.ని బాధిత మహిళలు, దళితులతో పాటు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.



## డ్రైవర్లకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కందుకూరు సిఐ అన్వర్ భాషా ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద ఆటో డ్రైవర్లకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉలవపాడు గ్రామంలో ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా సీఐ మాట్లాడుతూ మద్యం తాగి నడపడం పరిమితికి మించి ఆటోలో ఎక్కువమందిని ఎక్కించుకోవడం ముందు సీట్లో అటు ఇటు కూర్చోబెట్టుకోవటం సౌండ్ బాక్స్ అమర్చటం హైవేపై అతివేగంగా నడపడం రైతు కూలీలను 15 నుంచి 20 మంది దాకా ఎక్కించుకొని కూలి పనులకు తీసు కెళ్లడం సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఆటో ఇచ్చి నడపటం మైనర్ బాలులతో ఆటో నడిపించడంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పై నిబంధనలను అతిక్రమించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. సీఐ వెంట ఎస్ఐ జి.సుబ్బారావు ఉన్నారు.

## ఆర్డీఓను కలిసిన దేవస్థానం ఈఓ నరసింహబాబు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధనరెడ్డిని మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహాబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ కలిశారు. ఈ సందర్భంగా 167బి, 565 జాతీయ రహదారుల నిర్మాణంలో మదన వేణుగోపాల్ స్వామి, భుజంగేశ్వర దేవస్థానంలకు సంబంధించి రావలసిన బకాయిలు గురించి నివేదిక సమర్పించారు. రికార్డులను పరిశీలించి తగుచర్యలు తీసుకుని పరిష్కరించేలా చూస్తానని ఆర్డీఓ హామీ ఇచ్చారు.

